# ప్రజా తపన

prajathapana.com

News that matters




సత్యం, పవిత్రత,నిస్వార్థం, భూనభోంతరాల్లోని ఏ శక్తీ ఈ సుగుణములతోజాజ్వల్యమానంగా ప్రకాశించే వారి నీడనైనా తాకలేదు. విశ్వమంతా ఒక్కటై ఎదిరించినా వారు ప్రతిఘటించగలరు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక:89 శనివారం 20 మే 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


## సంక్షేమ పథకాలకు వాలంటీర్లే బ్రాండ్ అంబాసిడర్లు

**ప్రజా తపన ,విజయవాడ :**

ప్రభుత్వం గురించి ప్రజల్లో విస్తృత చర్చ జరగడానికి .. వారికి ప్రభుత్వం చేస్తున్న మేళ్లు గురించి వివరించడానికి వాలంటీర్లు ముందు ఉండాలని సీఎం జగన్ పిలుపునిచ్చారు. వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో జగన్ మాటలు వింటే ఆయన వైసీపీ క్యాడర్ కన్నా ఎక్కువగా వాలంటీర్లపై నమ్మకం పెట్టుకున్నట్లుగా కనిపిస్తోందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఏ ప్రభుత్వంలోనూ వాలంటీర్ల వ్యవస్థ లేదని ప్రభుత్వ పథకాలు నేరుగా ఇళ్లకు వెళ్లి ఇస్తున్నారని.. 25 పథకాలకు సంబంధిచిన బ్రాండ్ అంబాసిడర్లు వాలంటీర్లేనని సీఎం జగన్ అంటున్నారు. 5 కోట్ల ప్రజల ప్రతి గడపవద్దకూ వెళ్లి నిజాలు చెప్పగలిగే సత్యసారథులు వాలంటీర్లు అని.. ప్రతి గడపకూ నేరుగా వాలంటీర్లే మనకున్న బలం అని నేరుగా చెప్పారు. ఇక్కడ పనిచేస్తున్న ఏ ఒక్కరూ కూడా ప్రభుత్వ ఉద్యోగులు కారని.. ఇక్కడ పనిచేస్తున్న ప్రతి వాలంటీర్‌కూడా స్వచ్ఛందంగా మంచి చేయాలి అనే మనస్సు పెట్టి తపన, తాపత్రయంతో అడుగులు వేస్తున్న మంచి మనుషులని.. వాలంటీర్ కార్యక్రమం మీ రాజకీయ హక్కులకు, అభ్యుదయ ఆదర్శ భావాలకు ఎలాంటి ఆటంకాలు,

02




## ఆదానికి సుప్రీం క్లీన్ చిట్

**ప్రజా తపన ,న్యూఢిల్లీ :**



అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవని సుప్రీంకోర్టు నియమించిన కమిటీ తేల్చి చెప్పింది. స్టాక్ రేట్లు పెంచి చూపించినట్లుగా హిడెన్ బర్గ్ ఆరోపించినట్లుగా అదానీ గ్రూప్ అవకతవకలకు పాల్పడినట్లు ఎలాంటి ఆధారాలు లేవంది. ఫారిన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ పెట్టుబడుల్లో ఎలాంటి మోసం జరుగలేదని తేల్చింది. నిపుణుల కమిటీ రిపోర్ట్‌తో అదానీకి భారీ ఊరట లభించినట్లయ్యింది. ఒక్కసారిగా అదానీ షేర్ల విలువ పెరిగింది. కాగా, సుప్రీంకోర్టు నియమించిన ఈ కమిటీలో నందన్ నీలేకని సహా ఇతర ప్రముఖులు ఉన్నారు. ఈ నిపుణులు కమిటీతో అదానీకి భారీ ఊరట లభించినట్లయ్యింది.అదానీ గ్రూప్‌పై హిండెన్ బర్గ్ సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. స్టాక్ రేట్లను పెంచి చూపించినట్లు, అదానీ షేర్లన్నీ బూటకమే అని ఆరోపించింది. ఈ వ్యవహారం దేశ వ్యాప్తంగా పెను దుమారం రేపింది. విషయం సుప్రీంకోర్టుకు చేరింది. దాంతో సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వం నందన్ నీలేకని నేతృత్వంలో నిపుణుల కమిటీ నియమించింది. హిండెన్‌బర్గ్ ఆరోపణల్లో నిజానిజాలపై నిగ్గు తేల్చాలని ఆదేశించింది. దాంతో విచారణ చేపట్టిన కమిటీ.. తాజాగా నివేదికను సుప్రీంకోర్టుకు అందజేసింది. ఈ నివేదికలో స్టాక్ ధరల నియంత్రణలో వైఫల్యం జరిగిందని చెప్పలేమని, ఇందుకు సంబంధించి ఎలాంటి ఆధారలు లేవని కమిటీ పేర్కొంది.



## ఎంపీ అవినాష్ రెడ్డి కేసులో ట్విస్ట్

### సీబీఐ కార్యాలయానికి బయలుదేరినట్టే బయల్దేరి.. పులివెందుల బాట..

**ప్రజా తపన ,హైదరాబాద్:**

తెలుగు రాష్ట్రాల్లో పెను ప్రకంపనలు రేపిన మాజీ మంత్రి వివేకా హత్య కేసులో ఎంపీ అవినాష్ రెడ్డి మళ్లీ ట్విస్ట్ ఇచ్చారు. గత విచారణ సమయంలో ట్విస్ట్ ఇచ్చిన మాదిరిగానే.. నేడు కూడా అదే ట్విస్ట్ ఇవ్వడం గమనార్హం. సీబీఐ కార్యాలయానికి బయలుదేరినట్టే బయల్దేరి.. మార్గమధ్యలోనే హుటాహుటిన ఆయన పులివెందుల దారి పట్టారు. ఎంపీ తల్లి శ్రీలక్ష్మి అనారోగ్యంతో పులివెందుల ఆసుపత్రిలో చేరారని ఫోన్ రావడంతో ఆయన పులివెందులకు బయలుదేరారు. కా?గా శ్రీలక్ష్మికి గుండెపోటు వచ్చినట్లుగా తెలుస్తోంది.వాస్తవానికి.. ఉదయం నుంచి కూడా

02

## కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయానికి న్యాక్ ఎ ప్లస్ గ్రేడు

**ప్రజా తపన, మైసూర్.**

కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయం మొట్టమొదటిసారి న్యాక్ ఎ ప్లస్ గ్రేడును పొందింది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య శరణప్ప వీ హలసే ဂ విశ్వవిద్యాలయం ఉద్యోగులందరితోనూ సభా ముఖంగా ఈ విషయాన్ని పంచుకున్నారు. విశ్వవిద్యాలయం వ్యాప్తి పెరిగిందని ఇకమీదట విద్యార్థులకు ఈ గ్రేడ్ ఎంతగానో ఉపకరిస్తుందని తెలియజేశారు. అంతేకాకుండా విశ్వ విద్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ ఈ సందర్భంగా స్వీట్లు పంచి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ గారైన ఆచార్య కే.ఎల్.ఎన్. మూర్తి గారు తన ఆనందాన్ని పంచుకుంటూ ఈ గ్రేడ్ కోసం వైస్ ఛాన్సలర్ గారు పడిన శ్రమను గుర్తు చేసుకున్నారు. ఈ క్రెడిట్ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగికి చెందుతుందని ఆయన ఆనందాన్ని వ్యక్తం చేశారు. శిఖ డైరెక్టర్ డాక్టర్ నిరంజన్ ఈ ఆనందాన్ని పంచుకుంటూ ఉద్వేగంగా ప్రసంగించారు. న్యాక్ గ్రేడ్ రావడం పట్ల విశ్వవిద్యాలయం అధికారులు అందరూ తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.







## మారిన క్రెడిట్ రూల్స్

**ప్రజా తపన ,ముంబై :**

భారతీయులు, తమ క్రెడిట్ కార్డ్ ద్వారా విదేశాల్లో ఇష్టం వచ్చినట్లు ఖర్చు చేయడం ఇక కుదర్దు. క్రెడిట్ కార్డ్ హోల్డర్లకు షాక్ ఇస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అంతర్జాతీయ ప్రయాణ సమయాల్లో క్రెడిట్ కార్డ్ ద్వారా చేసే వ్యయాలకు

02

## ఏపీకి మరో వందేభారత్ ట్రైన్

**ప్రజా తపన ,శ్రీకాకుళం:**



కేంద్రం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన వందేభారత్ రైళ్లు పరుగులు పెడుతున్నాయి. దేశవ్యాప్తంగా ప్రధాన నగరాలు, పట్టణాల మధ్య ఈ రైళ్లు నడుస్తున్నాయి. ఇక తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. రెండు రైళ్లను కేటాయించింది కేంద్రం. సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నంకు ఒక రైలు నడుస్తుంటే.. సికింద్రాబాద్ నుంచి తిరుపతికి మరో వందేభారత్ పరుగులు పెడుతోంది. తాజాగా మరో (మూడోది) వందేభారత్ ఏపీ మీదుగా నడవబోతోందనే ప్రచారం జరుగుతోంది.. దీనికి కారణం లేకపోలేదు. వందేభారత్ రైలు శ్రీకాకుళం జిల్లా పలాస రైల్వేస్టేషన్‌కు వచ్చింది. ఈ రైలు రాత్రి 7.15 గంటల సమయంలో స్టేషన్‌లో

02

## జ్ఞానవాపి మసీదు'శివలింగం' కార్బన్ డేటింగ్ ఆదేశాలను నిలిపేసిన సుప్రీంకోర్టు

**ప్రజా తపన ,న్యూఢిల్లీ :**

ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసిలో ఉన్న జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలో శివలింగం' వయసును శాస్త్రీయంగా నిర్ణయించాలని, కార్బన్ డేటింగ్ వంటి ఆధునిక టెక్నాలజీని ఉపయోగించాలని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సుప్రీంకోర్టు శుక్రవారం నిలిపేసింది. గత ఏడాది నిర్వహించిన వీడియోగ్రాఫిక్ సర్వేలో ఈ 'శివలింగం'

02



# స్వతంత్ర సమరంలో రాట్నం కేవలం యంత్రం కాదు మంత్రం

**ప్రజా తపన ,మైసూరు,**

మైసూర్ లోని కర్ణాటక రాష్ట్ర సార్వత్రిక విశ్వవిద్యాలయంలో తెలుగు విభాగం మరియు ఐ సి ఎస్ ఎస్ ఆర్ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ సదస్సును నిర్వహించారు. విశ్వవిద్యాలయంలోని కావేరి హాల్లో స్వాతంత్ర్యసంగ్రామంలో తెలుగు కన్నడ కవుల పాత్ర, అనే అంశం మీద రెండు రోజుల జాతీయ సదస్సును నిర్వహించారు. మొదటిరోజు ప్రారంభ సమావేశంలో సభకు అధ్యక్షులుగా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ఆచార్య శరణప్ప వీ హలసే గారు వ్యవహరించారు. శ్రీమతి నిర్మల గారి ప్రార్థన గేయంతో సభ ప్రారంభమైంది. వేదిక మీదకు ముఖ్య అతిధులను స్వాగత పలుకులు కోరుతూ తెలుగు విభాగం అధ్యక్షులు ఆచార్య ఎం.రామనాథం నాయుడు గారు పేరుపేరునా స్వాగతం కోరారు. మరియు సదస్సు ముఖ్య ఉద్దేశాన్ని వివరిస్తూ తెలుగు కన్నడ భాషల సోదరత్వాన్ని, ద్రావిడ భాషల ఔన్నత్యాన్నిచాటి చెప్పారు. తెలుగులో చిలకమర్తి లక్ష్మీ నరసింహారావు గారి నుండి బసవరాజు అప్పారావు గారి వరకు ఎంతో మంది కవుల అందించిన సాహితీ సేవను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కన్నడ కవులు లో కూడా స్వాతంత్ర సమరానికి విశేషమైన సేవలు అందించిన వారందరినీ పేరుపేరునా మరొక్కసారి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రొఫెసర్ ఎన్.ఎం. తలవార, శాస్త్రీయ కన్నడ అత్యున్నత అధ్యయన కేంద్రం డైరెక్టర్, వీరు ఈనాడు నన్నదు, అని కువైపు గారితో ప్రారంభించి స్వతంత్ర సమరంలో రాట్నం కేవలం యంత్రం కాదు మంత్రంగా ఆ రోజుల్లో పని చేసిందని చెప్పారు. స్వాతంత్ర్య ఫలాలను అనుభవిస్తున్న నేటితరం అప్పుడప్పుడు వారి త్యాగాలను గుర్తు చేసుకోవాలని తెలియజేశారు. జడ వస్తువులుగా ఉన్న వ్యక్తులను చలింప చేయడానికి కవులు ఎంతగానో శ్రమించారని ఈ సందర్భంగా తెలియజేశారు. కరీం ఖాన్, బెట్టిగేరి కృష్ణ శర్మ, బెంద్రే, తిరుమల రాజమ్మ, కువెంపు ఇలా అనేకమంది కన్నడ కవులు అందించిన









సేవలను సభలో పంచుకున్నారు. విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ గారైన ప్రొఫెసర్ కె.ఎల్.ఎన్. మూర్తి గారు ఉపన్యసిస్తూ 1857 లో జరిగిన సిపాయి వార్ ను ధర్మ పోరాటంగానే గుర్తించాలి తప్పితే మొదటి యుద్ధంగా పేర్కొనకూడదని అన్నారు. మన ముడి సరుకులతో తయారుచేసిన వస్తువులను మనకే అమ్మడం తెల్ల వాళ్ళ తెలివిగా,మోసంగా అభివర్ణించారు. కీలక ఉపన్యాసానికి విచ్చేసిన శ్రీమతి తేళ్ళఅరుణ కుమారి గారు, అన్ని భాషలు నావేనని, సాహిత్యం ద్వారా నవభారత నిర్మాణంలో యువతను భాగస్వాములు చేయాలని ఆమె పిలుపునిచ్చారు. భారతదేశానికి ఎందరో దేశీయ నాయకులు వారి ధన, మన, ప్రాణాలను అర్పించారని ఆమె గుర్తు చేశారు. స్వాతంత్ర్య సంగ్రామం లో తెలుగు నాడులోని కవయిత్రులు అందించిన సేవలను ఆమె కొనియాడారు. అంతేగాకుండా కన్నడ కవయిత్రులు కూడా ఆమె ఈ సందర్భంగా మననం చేసుకున్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రొఫెసర్ శరణప్ప హాలసే గారు ప్రసంగిస్తూ ఎందరో త్యాగధనుల ఫలితమే ఈ స్వాతంత్ర్య ఫలాలని వారి త్యాగ నిరతిని మనం ఎప్పుడూ గుర్తు చేసుకోవాలని అభిలషించారు. ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం నెరవేరాలని ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ గారు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. తెలుగు విభాగం అధ్యక్షులు గారికి ఈ సందర్భంగా అభినందనలు తెలియజేశారు. ఆచార ఏం రామనాథ నాయుడు గారు విశేషంగా ఒక కవితను రాసి విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ గారికి ప్రేమతో బహూకరించారు. ఆచార్య యం రామనాథం నాయుడు గారి మొదటి పరిశోధక విద్యార్థి అయిన పూసపాటి శంకర్రావు గారు తన గురువుగారైన ఎం. ర రామనాథం నాయుడు ని ఘనంగా సన్మానించుకున్నారు. తర్వాత అనేకమంది పత్ర సమర్పకులు వివిధ విషయాల పైన వారి పత్రాలనుసమర్పించారు. ఈ కార్యక్రమానికి డీన్ ఆచార్య లక్ష్మీ, ఆచార్య,ప్రవీణ్, డా. ఖాదర్ పాశ, విశ్వవిద్యాలయంలోని బోధక, బోధకేతర సిబ్బంది పాల్గొని సభను జయప్రదం చేశారు.

## సంక్షేమ పథకాలకు వాలంటీర్లే బ్రాండ్ అంబాసిడర్లు



(మొదటిపేజీ తరువాయి)

అవరోధాలు ఉండవని జగన్ హామీ ఇచ్చారు. వాలంటీర్లను ఉద్దేశించి నేను చేసిన మొదటి ప్రసంగాన్ని మీరు గుర్తుకు తెచ్చుకోవాలని.. అప్పట్లోనే తాను లీడర్లుగా చేస్తానని చెప్పానని గుర్తు చేశారు. ఆ మాటను గుర్తు పెట్టుకోవాలనిసూచించారు. జగనన్న సైన్యం వాలంటీర్లని.. ప్రతి ఇంటికీ ఎక్కువసార్లు వెళ్లాలని జగన్ కోరారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి తేడాను వారికి చూపించాలన్నారు. చేసిన మంచిపై ప్రజలు ఆలోచించేలా చేయాల్సిన బాధ్యత మీదేనని చెప్పుకొచ్చారు. సీఎం జగన్ వాలంటీర్లే తమ ప్రభుత్వం గురించి ప్రజలకు చెబుతారని గట్టి నమ్మకం పెట్టుకున్నారు . పార్టీ నేతల్లో ఉన్న అసంతృప్తిని కూడా పెద్దగా పట్టించుకోకుండా వాలంటీర్లకు ప్రాధాన్యం ఇస్తున్నారన్న విమర్శలు సీఎం జగన్ పై ఉన్నాయి. ఇప్పుడు ఆయన వాలంటీర్లపై పెట్టుకున్న నమ్మకం కూడా అలాగే ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. వాలంటీర్ల వద్ద ప్రతి యాభై ఇళ్లకు సంబంధించిన సమాచారం ఉంటుది. వారికి ప్రభుత్వం ఆ యాభై ఇళ్ల పరిధిలో లబ్దిదారులకు సంబంధించిన సమగ్ర సమాచారంతో పాటు పథకాల్లో పేర్లు ఉంచాలా తీసెయ్యాలా అనే అధికారం కూడా ఇచ్చారు. దీంతో వాలంటీర్లు చెప్పినట్లుగా ఓట్లు వేస్తారన్న అభిప్రాయం సీఎం జగన్ లో ఉందని.. పార్టీ నేతల చెప్పిన దాని కన్నా వాలంటీర్లు చెబితే ఎక్కువ ప్రభావితం అవుతారని భావిస్తున్నారు. అందుకే వాలంటీర్లపై నమ్మకం పెంచుకున్నారని చెబుతున్నారు.

## జ్ఞానవాపి మసీదు'శివలింగం' కార్బన్ డేటింగ్ ఆదేశాలను నిలిపేసిన సుప్రీంకోర్టు

(మొదటిపేజీ తరువాయి)

కనిపించిన సంగతి తెలిసిందే. అయితే ఇది ఫౌంటెన్ అని ముస్లిం పక్షం వాదిస్తోంది .జ్ఞానవాపి మసీదు కమిటీ దాఖలు చేసిన పిటిషన్‌పై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపింది. 'శివలింగం' వయసును నిర్ధరించేందుకు కార్బన్ డేటింగ్ నిర్వహించాలని అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల పర్యవసానాలనుబట్టి చూసినపుడు, దీనిపై మరింత లోతుగా పరిశీలించవలసిన అవసరం ఉందని తెలిపింది. హైకోర్టు ఆదేశాలు తదుపరి విచారణ తేదీ వరకు నిలిపివేస్తున్నట్లు తెలిపింది.వారణాసిలోని కాశీ విశ్వనాధుని దేవాలయం పక్కనే జ్ఞానవాపి మసీదు ఉంది.

## ఎంపీ అవినాష్ రెడ్డి కేసులో ట్విస్ట్

(మొదటిపేజీ తరువాయి)

అవినాష్ రెడ్డి విచారణకు హాజరవుతారా.. లేదా? అనేది సందిగ్ధంగానే ఉంది. విచారణకు హాజరు కావాల్సిన సమయం ఆసన్నమైనా కూడా ఆయన తన న్యాయవాదులతో విచారణకు వెళ్లాలా.. వద్దా.. అనేదానిపై చర్చలు నిర్వహిస్తూ ఉండిపోయారు. చర్చలు ముగిశాక వెంటనే తన కాన్వాయ్‌లో బయలు దేరారు. మీడియా మొత్తం ఆయన సీబీఐ కార్యాలయానికే బయల్దేరారనే అనుకుంది. కానీ ఆయన పులివెందుల రూటు పట్టారు. గత విచారణ సమయం(ఈ నెల 16న)లోనూ అవినాష్ రెడ్డి అలాగే చేశారు. విచారణకు హాజరవుతున్నట్టుగా కారులో బయలుదేరి వెంటనే పులివెందుల దారి పట్టారు. ఈ పరిస్థితుల్లో సీబీఐ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుంది..? అనేదానిపై సర్వత్రా అవినాష్ అనుచరుల్లో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

## ఏపీకి మరో వందేభారత్ ట్రైన్

(మొదటిపేజీ తరువాయి)

ఆగింది.. ఈ వందేభారత్‌ను చూసేందుకు ప్రయాణికులు ఎగబడ్డారు.. తమ మొబైల్స్‌లో సెల్ఫీలు దిగారు. వందేభారత్ ఎక్స్‌ప్రెస్ పలాసకు తొలిసారి రావడం విశేషం.. దీని గురించి జనాలకు కూడా ఎలాంటి సమాచారం లేదు. అంతేకాదు ఈ రైలు ఆగడాన్ని చూసి రైల్వే సిబ్బంది కూడా ఒకింత ఆశ్చర్యపోయారు. ఈ వందేభారత్ దాదాపు పది నిమిషాల పాటు పలాస రైల్వే స్టేషన్‌లో ఆగిందట. డ్రైవర్లు, గార్డులు మారిన తర్వాత అక్కడి నుంచి రైలు అక్కడి నుంచి కదిలింది.ఏపీ మీదుగా మూడో వందేభారత్ పరుగులు పెట్టబోతుందా అనే చర్చ జరుగుతోంది. ఈ రైలును విశాఖపట్నం మీదుగా భువనేశ్వర్ వరకు ట్రయల్ రన్ నిర్వహించారనే చర్చ జరుగుతోంది. వందేభారత్ వేగానికి తగిన విధంగా ఒడిశాలోని భువనేశ్వర్ నుంచి విజయవాడ వరకు ఈ రైలు నడుస్తుందనే ప్రచారం మొదలైంది. ఈ రైలు ఎక్కడి నుంచి ఎక్కడికి నడుస్తుందనే క్లారిటీ లేకపోయినా.. ట్రయల్ రన్ మాత్రం నిర్వహించినట్లు చెబుతున్నారు.కేంద్రం కూడా దేశంలో అనేక నగరాలు, ముఖ్య పట్టణాలు, రాష్ట్ర రాజధానులకు వందేభారత్ రైళ్లను కేటాయిస్తోంది. ఈ క్రమంలోనే భువనేశ్వర్ నుంచి ఈ వందేభారత్‌ను నడిపేందుకు సన్నాహాలు చేస్తున్నారనే చర్చ నడుస్తోంది. ఈ రైలుపై క్లారిటీ రావాల్సింది ఉండగా.. ప్రస్తుతం ట్రయల్ రన్ కోసం పట్టాలెక్కించారని.. త్వరలోనే దీనిపై స్పష్టత వస్తుందని భావిస్తున్నారు. ఒకవేళ ఈ రైలు ప్రారంభమైతే ఎక్కడి నుంచి ఎక్కడి వరకు అనేది ఆసక్తికరంగా మారింది.ప్రస్తుతం సికింద్రాబాద్ నుంచి వందేభారత్ విశాఖకు నడుస్తోంది. ఈ రైలు విశాఖపట్నం నుంచి ఉదయం 5.45 గంటలకు బయలుదేరి.. రాజమండ్రి 7.55, విజయవాడ 10.00.. ఖమ్మం 11.00.. వరంగల్ 12.05.. సికింద్రాబాద్ 14.15 గంటలకు చేరుకుంటుంది. మళ్లీ సికింద్రాబాద్ నుంచి మధ్యాహ్నం 15.00 (3 గంటలు) గంటలకు బయల్దేరి.. వరంగల్ 16.35.. ఖమ్మం 17.45.. విజయవాడ 19.00.. రాజమండ్రి 20.58.. విశాఖ 23.30 (11) గంటలకు వస్తుంది. ఆదివారం తప్ప మిగతా రోజుల్లో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు అందుబాటులో ఉంటుంది.అలాగే సికింద్రాబాద్ నుంచి తిరుపతికి మరో వందేభారత్ నడుస్తున్న సంగతి తెలిసిందే. ఈ రైలు ఉదయం 6గంటల 15 నిమిషాలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరుతుంది. నల్గొండకు ఉదయం 7.30కు చేరుకుంటుంది. ఆ తర్వాత గుంటూరుకు 9.40.. ఒంగోలు 11.10.. నెల్లూరు మధ్యాహ్నం 12.30 గంటలకు వెళుతుంది. తిరుపతికి మధ్యాహ్నం 2.30 గంటలకు చేరుకుంటుంది. మళ్లీ తిరుపతి నుంచి మధ్యాహ్నం 3.15గంటలకు బయల్దేరి రాత్రి 11.30గంటలకు సికింద్రాబాద్ వచ్చేస్తుంది. ఈ రైలు మంగళవారం అందుబాటులో ఉండదు.

## మారిన క్రెడిట్ రూల్స్

(మొదటిపేజీ తరువాయి)

సంబంధించి రూల్స్ మార్చింది. ఇంటర్నేషనల్ క్రెడిట్ కార్డుల వినియోగాన్ని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిబరలైజ్డ్ రెమిటెన్స్ స్కీమ్ పరిధిలోకి తీసుకువచ్చింది. దీనివల్ల, ప్రస్తుతం 5%గా ఉన్న 'మూలం వద్ద పన్ను రేటు కాస్తా ఇకపై 20%కు చేర్చింది. అంతేకాదు, ఎల్‌ఆర్‌ఎస్ పరిధిలోకి రావడం వల్ల, ఒక సంవత్సరంలో, విదేశాల్లో 2.5 లక్షల డాలర్లను దాటి క్రెడిట్ కార్డ్ ద్వారా ఖర్చు చేయాలన్నా, మరేదైనా విదేశీ కరెన్సీ రూపంలో చెల్లించాలన్నా ఇకపై రిజర్వ్ బ్యాంక్ అనుమతి తీసుకోవాలి. గతంలో ఈ పరిమితి లేదు. కొత్త రూల్స్ ఈ ఏడాది జులై 1వ తేదీ నుంచి అమలులోకి వస్తాయి.ఇంకాస్త సింపుల్‌గా చెప్పుకుందాం. ఒక భారతీయ పౌరుడు విదేశీ ప్రయాణం చేస్తున్నాడనుకుందాం. విదేశీ ప్రయాణాల్లో ఫ్లైట్ టిక్కెట్ల కొనుగోళ్లు, హోటళ్లలో బస, స్థానికంగా పర్యటనలు, ఆహారం, షాపింగ్ లాంటి ఖర్చుల కోసం అతను క్రెడిట్ కార్డ్ వాడుతుంటే దానిపై అతను 20% టీసీఎస్ చెల్లించాలి. అంటే, అతను విదేశాల్లో ఒక లక్ష రూపాయలు ఖర్చు చేయాలని అనుకుంటే, లక్షా 20 వేల రూపాయలు చెల్లించాలి. అదనంగా చెల్లించిన రూ. 20 వేల మొత్తం భారత ప్రభుత్వానికి చేరుతుంది. ఈ రూల్ జులై 1వ తేదీ నుంచి అమలులోకి వస్తుంది కాబట్టి, ఈ తేదీ కంటే ముందు చేసే చెల్లింపులపై ప్రస్తుతం ఉన్న 5% రేటు ప్రకారం లక్షా ఐదు వేల రూపాయలు చెల్లిస్తే సరిపోతుంది. అయితే, కంగారు పడాల్సిన పని లేదు, వాస్తవ ఖర్చుకు అదనంగా చెల్లించిన మొత్తం తర్వాత తిరిగి వస్తుందిగతంలో డెబిట్ కార్డ్‌లు ఎల్‌ఆర్‌ఎస్ కింద ఉన్నాయి, క్రెడిట్ కార్డ్‌లు లేవు. ఈ రెండు కార్డ్‌ల రెమిటెన్స్ రేట్‌లో ఏకరూపత తీసుకురావాలనే లక్ష్యంతో ఎల్‌ఆర్‌ఎస్ కిందకు అంతర్జాతీయ క్రెడిట్ కార్డ్ ఖర్చులను తీసుకురావడానికి చట్టంలో మార్పులు చేసినట్లు ఆర్థిక మంత్రిత్వ శాఖ ప్రకటించింది.ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ (ఫెమా) సవరణ నిబంధనలు-2023 ద్వారా, క్రెడిట్ కార్డుల ద్వారా విదేశాల్లో చేసే ఖర్చును రిజర్వ్ బ్యాంక్ నియంత్రిస్తుంది. ఎల్‌ఆర్‌ఎస్ స్కీమ్‌లో క్రెడిట్ కార్డ్ వ్యయాలను చేర్చడం వల్ల 'మూలం వద్ద పన్ను సేకరణ'ను ఇది అనుమతిస్తుంది. టీసీఎస్ చెల్లించే వ్యక్తి ముందస్తు పన్ను చెల్లింపుదారు అయితే, అతను ఐటీఆర్ ఫైలింగ్ సమయంలో టీసీఎస్ మొత్తాన్ని మినహాయించుకుని మిగిలిన పన్నును చెల్లించవచ్చు. ముందస్తు పన్ను చెల్లింపుదారు కాకపోతే, ఐటీఆర్ ఫైల్ చేసి ఆ మొత్తాన్ని క్లెయిమ్ చేసుకోవచ్చు. ఎల్‌ఆర్‌ఎస్ రేటు పెంపును ఇప్పుడు కొత్తగా ప్రకటించలేదు. విదేశీ టూర్ ప్యాకేజీలు, విదేశాలకు పంపే డబ్బుపై టీసీఎస్ రేటును 5 శాతం నుంచి 20 శాతానికి పెంచుతున్నట్లు ఈ ఏడాది ఫిబ్రవరి 1వ తేదీన ప్రతిపాదించిన 2023-24 బడ్జెట్‌లోనే ప్రకటించారు. అయితే, దాని పరిధిలోకి క్రెడిట్ కార్డ్‌లను తెచ్చారా, లేదా అన్నదానిపై అప్పుడు స్పష్టత రాలేదు. ఇప్పుడు, క్రెడిట్ కార్డ్‌లు కూడా ఎల్‌ఆర్‌ఎస్ పరిధిలోకి వచ్చాయని స్పష్టతనిస్తూ, ఈ నెల 16వ తేదీన ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మార్పులు జులై 1 నుంచి అమలులోకి వస్తాయి. అయితే, విదేశాల్లో చదువు కోవడానికి, వైద్యం కోసం చేసే ఖర్చులపై టీసీఎస్ రేటు మారుతుంది.

# కోస్తాలో బాబు రాయలసీమలో లోకేష్ టీడీపీలో ఫుల్ జోష్

**విజయవాడ:**

రాజకీయ పార్టీలు ప్రజల్లో ఎంత కలసి?పోతే ఓట్ల పరంగా అంత అడ్వాంటేజ్ వస్తుంది. ఆ విషయం రాజకీయ పార్టీలకు తెలియనిదేం కాదు. అయితే ఇలాంటి అడ్వాంటేజ్ ప్రతిపక్ష పార్టీలకు ఎక్కువగా ఉంటుంది. ఎంత మేర ఉపయోగించుకుంటారన్నది కీలకం. ప్రస్తుతం ఏపీలో ఎన్నికలకు ఇంకా ఏడాదికిపైగా సమయం ఉంది . కొంత కాలంగా ఏపీలో ఎటు వైపు చూసినా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలే కనిపిస్తున్నాయి. ఇతర పార్టీలు సైలెంట్ గా ఉన్నాయి. జనసేనాని ఇంకా రంగంలోకి దిగలేదు. సీఎం జగన్ కూడా .. పల్లెబాట అంటున్నారు కానీ ఎప్పటికో తెలియదు. ఇప్పటికైతే ఓ వైపు లోకేష్.. మరో చంద్రబాబు పర్యటనలతో ఎటు చూసినా టీడీపీనే కనిపిస్తోంది. నారా లోకేష్ పాదయాత్ర వంద రోజులు దాటింది. విరామం అనేది లేకుండా ఉదయం నుంచి రాత్రి వరకూ సాగుతున్న పాదయాత్ర ప్రజల్లోకి చొచ్చుకెళ్తోందన్న అభిప్రాయం వినిపిస్తోంది. లోకేష్ వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటి వరకూ ఆయన రెండు లక్షల మంది సెల్ఫీలు ఇచ్చి ఉంటారని అంచనా. అలాగే ప్రతీ రోజూ ఓ వర్గంతో చిన్న పాటి సమావేశాలు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో నియోజకవర్గాల వారీగా సభలు నిర్వహిస్తున్నారు. సభల వల్ల ఇంపాక్ట్ కంటే చిన్న చిన్న మీటింగ్‌లతో కొన్ని వర్గాలకు భరోసా ఇవ్వడం వల్ల వచ్చే ప్రభావం ఎక్కువ ఉంటుందని భావిస్తున్నారు. పాదయాత్ర ద్వారా లోకేష్.. పార్టీలకు అతీతంగా మంచి చేస్తారనే తనను కలిసిన వారిలో కల్పిస్తున్నారు. అదిప్లస్ అవుతుందని టీడీపీ వర్గాలు చెబుతున్నాయ.లోకేష్



పాదయాత్ర జోష్ ఓ వైపు సాగుతూండగా?న.. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు ఇదేం ఖర్మ రాష్ట్రానికి పేరుతో అన్ని జిల్లాలు చుట్టేస్తున్నారు. వివిధ రకాల కార్యక్రమాలు కింది స్థాయి జనం నాడిని పట్టడంతో పాటు వారికి భరోసా ఉండేలా వ్యూహాత్మకంగా వ్యవహరిస్తున్నారు. తెర వెనుక ఎప్పటికప్పుడు వ్యూహాలు ఖరారు చేసుకునే స్ట్రాటజిస్టుల బృందం పని చేస్తోంది. వారు చంద్రబాబు, లోకేష్ పర్యటలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. పవర్ స్టార్ పవన్ కల్యాణ్ జనవరి నుంచి బస్సు యాత్ర ప్రారంభించాలని అనుకున్నారు. ముందస్తు ఎన్నికలు ఉంటాయన్న కారణంగా అలా అనుకున్నారు. ముందస్తు ఉండదని తేలిన తర్వాత ఆయన పెండింగ్ సినిమాలను పూర్తి చేయడంలో బిజీ అయిపోయారు. మళ్లీ డిసెంబర్ లో ముందస్తు ఉంటాయంటే జూన్ నుంచి ఏపీలోనే ఉంటానని చెప్పారు. కానీ అలాంటి అవకాశాలు కష్టమన్న అభిప్రాయం వినిపిస్తోంది. మార్చిలోనే ఎన్నికలు ఉంటాయని బొత్స సత్యనారాయణ లాంటి వాళ్లు చెబుతున్నారు. దీంతో పవన్ వారాహి యాత్ర కూడా ఆలస్యమయ్యే అవకాశం ఉంది. సీఎం జగన్ జిల్లాల టూర్లు



చేస్తానని చాలా కాలంగా చెబుతున్నారు. ఆయన జిల్లాలకు వెళ్లి బటన్ నొక్కి వస్తున్నారు. అదే పర్యటనలు అని అనుకోవాలో లేకపోతే.. కొత్తగా ఏమైనా ప్లాన్ చేస్తారో స్పష్టత లేదు.కానీ ప్రభుత్వ పరంగా అనేక సవాళ్లు సీఎం మందు ఉన్నాయి. వాటిని పరిష్కరించుకోవడానికి సమయం కేటాయించాలి. వాటిని సమన్వయం చేసుకుంటూ జిల్లాల పర్యటన అంటే సాగడం కష్టమనే వాదన ఉంది. ఇప్పటి వరకూ సీఎం? బాధ్యతలు చేపట్టిన తర్వాత జగన్ ప్రజల్లోకి వెళ్లింది లేదన్నవిమర్శలు ఉన్నాయి. ఎన్నికల్లోపు వెళ్లకపోతే విపక్షాలకు అదే ప్రధాన అస్త్రం అయ్యే అవకాశం ఉంది. కనీసం విపత్తులు వచ్చినప్పుడు కూడా పరామర్శకు వెళ్కపోవడం వైసీపీ క్యాడర్ కు కూడా ఇబ్బందికరంగానే ఉంది. మొత్తంగా ఏపీలో ఇప్పుడు ఎటు వైపు చూసినా తెలుగుదేశం పార్టీ హడావుడే కనిపిస్తోంది. మూడు ఎమ్మెల్సీ ఎన్నికల విజయం తర్వాత ప్రజాభిప్రాయం తమకు అనుకూలంగా ఉందన్నభావనను మరింత ఎక్కువగా వారు వ్యాప్తి చేస్తున్నారు. వ్యూహాత్మకంగా ఈ కార్యక్రమాలను ప్రజల్లోకి చొచ్చుకెళ్లేలా చేసుకుంటన్నారు

# ఏపీ బీఆర్ఎస్ ఆఫీస్ రెడీ

**గుంటూరు:**

భారత రాష్ట్ర సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యాలయాన్ని గుంటూరులోనే ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సాదాసీదా ప్రారంభ కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నారు. ఆదివారం రోజు ఉదయం ఏపీ బీఆర్ఎస్ అధ్య క్షుడు తోట చంద్రశేఖరే పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిం చనున్నారు. ఎలాంటి బహిరంగ సభను ఏర్పాటు చేయడం లేదు. తెలంగాణ నుంచి కీలక నేతలెవరూ హాజరు కావడం లేదు. ఈ కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలన్నారు. కలిసి కట్టుగా వచ్చి కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా తోట చంద్రశేఖర్ పిలుపునిచ్చారు.గత జనవరిలో బీఆర్ఎస్ ఏపీ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ రావు ను కేసీఆర్ నియమించారు. జనవరిలో 2న తోట చంద్రశేఖర్ తెలంగాణ భవన్ లో కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఈ సందర్భంగా ఏపీ బీఆర్ఎస్ అధ్యక్షుడిగా తోట చంద్రశేఖర్ ను కేసీఆర్ ప్రకటించారు. మాజీ మంత్రి రావెల కిషోర్ బాబు, బీజేపీ నేత చింతల పార్థసారధి కూడా అప్పట్లోనే పార్టీలో చేరారు. ఏపీలోనూ బీఆర్ఎస్ కు మంచి స్పందన లభిస్తుందని సంక్రాంతి తర్వాత ఏపీ బీఆర్ఎస్ ఆఫీసును ప్రారంభిస్తామని చెప్పారు. అయితే బాగా ఆలస్యంగా ప్రారంభిస్తున్నారు. పెద్ద ఎత్తున ఏపీ నుంచి చేరికలు ఉంటాయని అనుకున్నప్పటికీ పెద్దగా ఎవరూ పార్టీలో చేరకపోవడంతో బీఆర్ఎస్ వర్గాల్లో జోష్ లేకుండా పోయింది. ఇటీవల స్టీల్ ప్లాంట్ అంశంలో తెలంగాణ ప్రభుత్వం బిడ్డింగ్ దాఖలుచేయాలని నిర్ణయించడంతో ఆ పార్టీ నేతలు హుషారుగా రాజకీయం చేశారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై వెనక్కి తగ్గామని కేంద్ర మంత్రి ప్రకటించడంతో ఇక విజయోత్సవ సభ నిర్వహించాలని అనుకున్నారు. కానీ కేంద్రం ప్రైవేటీకరణకే కట్టుబడి ఉన్నామని చెప్పడంతో బీఆర్ఎస్‌కు ఇబ్బందికర పరిస్థితి ఏర్పడింది. నిజానికి విశాఖలో రాష్ట్ర కార్యాలయం పెడతారని.. భారీ బహిరంగసభ కూడా పెడతారని కొన్నాళ్లుగా చర్చ జరుగుతోంది. త్వరలో అంటూ టైం గడిచిపోయింది కానీ చివరికి గుంటూరులోని ఆటోనగర్‌లో ఓ భవనంలో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్నారు. కేసీఆర్ వస్తే ఓ ఊపు వచ్చి ఉండేదని కానీ ఆయన టూర్ షెడ్యూల్ లేకపోవడంతో.. బీఆర్ఎస్ కార్యకర్తలు నిరాశ చెందుతున్నారు. బహిరంగసభ ద్వారా సత్తా చూపిస్తే వచ్చే ఎన్నకిలకు మంచి ఉత్సాహం ఉండేదం టున్నారు.

# సెంటు స్థలం రివ్యూ- కోర్టు తీర్పు అనుకూలంగా రాకపోతే

**అమరావతి:**

అమరావతి రాజధాని అంశం ఏపీ రాజకీయాల్లో ఎప్పుడూ సంచలనమే. గత ప్రభుత్వం హైదరాబాద్ లాగా అబివృద్ధి చేసి .. మరో మెట్రో సిటీని సిద్ధం చేసుకుంటామని కలలు కన్నది. కానీ మారిన ప్రభుత్వం మాత్రం అసలు ఆ గ్రాఫిక్స్ ఎలా సాధ్యమని పూర్తిగా పక్కన పెట్టేసింది. ఇప్పుడు రైతులు ఇచ్చిన భూముల్ని పేదలకు పంచేందుకు సిద్ధమయింది. నిజానికి ఆ భూముల్ని రైతులు పూర్తిగా ప్రభుత్వానికి పరిహారం తీసుకుని ఇవ్వలేదు. డెలవప్‌మెంట్ అగ్రిమెంట్ ప్రకారం ఇచ్చారు. అక్కడే అసలు సమస్య వచ్చింది. రైతులకు చట్టం ప్రకారం కల్పించాల్సిన ప్రయోజనాలు కల్పించకుండానే హామీ ఇచ్చినట్లుగా అభివృద్ధి చేయకుండానే వారి భూముల్ని సెంటు స్థలాలకు ఇస్తున్నారు. ఇప్పుడు విషయం న్యాయస్థానంలో ఉన్నప్పటికీ పట్టాలు పంచడానికి రెడీ అయ్యారు. దీంతో వివాదం ప్రారంభయింది. యాభై వేల కుటుంబాలకు అమరావతిలో రైతులు ఇచ్చిన పొలాల్లో సెంటు స్థలాలను కేటాయించడం అంటే చిన్న విషయం కాదు. అయితే ఇలా ఇస్తున్న పట్టాలపై ఒక్క పేద కుటుంబానికి కూడా హక్కు రాదు. ఎందుకంటే సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా చెప్పింది.. భూయాజమాన్య హక్కులు కోర్టు తీర్పు తర్వాతనే తేలుతాయని . ప్రస్తుతం రాజధాని అంశంపై పిటిషన్లు సుప్రీంకోర్టులో పెండింగ్ లో ఉన్నాయి. హైకోర్టు తీర్పును ఉల్లంఘిస్తూ మరీ ఆర్ 5 జోన్ లో ఇళ్ల స్థలాలను ఏపీ ప్రభుత్వం ఇస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. రేపు హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు సమర్థిస్తే.. ఈ ఇళ్ల స్థలాలు ఇప్పుడు పంపిణీ చేసినా పేదలకు హక్కులు లేకుండా పోతాయి. దాని వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుంది. సుప్రీంకోర్టు అమరావతిలో సెంటు ఇళ్ల స్థలాలు ఇచ్చుకోవచ్చని చెప్పిందంటూ ప్రచారం జరుగుతోంది కానీ..అటు హైకోర్టు కానీ..ఇటు సుప్రీంకోర్టు కానీ ప్రభుత్వం పంపిణీ చేయాలనుకున్న పట్టాల విషయంలో జోక్యం చేసుకోబోమని మాత్రమే చెప్పింది. ప్రభుత్వానికి ఉన్న అధికారాల ప్రకారం ప్రభుత్వం చేస్తోంది. కానీ అది లీగలా..ఇల్లీగలా అనేది అమరావతిపై పిటిషన్లపై విచారణలోనే తేలనుంది. అందుకే జోక్యంచేసుకోబోమని చెప్పింది. ఒక వేళ అలా పంపిణీ చేయడం ఇల్లీగల్ అని..సీఆర్డీఏ చట్టాన్ని ప్రభుత్వం ఉల్లంఘించిందని తీర్పు వస్తే అది ప్రభుత్వానికీ చెంపపెట్టు అవుతుంది. సీఎం జగన్ పేదలకు సెంటు స్థలాలుఇవ్వాలనుకుంటే.. అనేక చోట్ల ఇతర స్థలాలు ఉన్నాయి. వివాదాస్పద భూముల్నే ఇవ్వాల్సిన అవసరం లేదు. కానీ పేదల పేరుతో అమరావతిపై కుట్ర చేయడానికే ఇలా చేస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. అమరావతిని నిర్వీర్యం చేయడానికి పేదలను అడ్డం పెట్టుకుంటున్నారని విపక్షాలు ఇప్పటికే ఆరోపణలు చేస్తున్నాయి. సీఆర్డీఏ చట్టం ప్రకారం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా థర్డ్ పార్టీకి హక్కులు కల్పించడం సాధ్యమయ్యే విషయం కాదని చెప్పడానికి నిపుణులు అవసరం లేదని చెబుతున్నారు. ఈ లెక్క ప్రకారం చూస్తే రైతులకు పూర్తి స్థాయిలో.. నష్టపరిహారాన్ని దాదాపుగా 70 వేల కోట్ల వరకూ చెల్లిస్తే ఆ భూముల్ని ఎలాగైనా ఉపయోగిం చుకోవచ్చు. కానీ ప్రభుత్వం వద్ద అంత వెసులుబాటు లేదు. అందుకే పేదలను అడ్డం పెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారన్న విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఇప్పుడు యాజమాన్య హక్కులు లేని పట్టాలను ఇవ్వడం వల్ల పేదలకు కూడా పెద్దగా మేలు జరగదు. అక్కడ వారు ఇళ్లు కట్టుకోవాల్సి ఉంటుంది. అలా ఇళ్లు కట్టుకున్న తర్వాత కోర్టు తీర్పు వ్యతిరేకంగా వస్తే వారి సొమ్ము మొత్తం బూడిదలో పోసిన పన్నీరవుతుంది. కోర్టు తీర్పు వచ్చిన తర్వాతే ఇల్లు కట్టుకోండి అని చెబితే ప్రజలు నమ్మరు. అందుకే కోర్టు తీర్పులు క్లియర్ అయిన తర్వాతే అమరావతి భూములు పంపిణీ చేస్తే ప్రభుత్వం నిజాయితీగా ఉందని ప్రజలు నమ్ముతారన్న అభిప్రాయం వినిపస్తోంది. లేకపోతే పేదలు కూడా తమను రాజకీయ కుట్రలకు వాడుకుంటున్నారన్న అభిప్రాయానికి వస్తారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# అమ్మో... కొండ

**కర్నూలు :**

ఎండ వేడిమికి ఇటీవల పగిలిన కొండ రాయిని అధికారులు మరోసారి పరిశీలించారు. నెలరోజులుగా భయం గుప్పిట్లో జీవనం సాగిస్తున్న ప్రజలకు భరోసా ఇచ్చారు. కొండరాయి తొలగించేందుకు చర్యలు చేపట్టారు. ఇటీవల కర్నూలు జిల్లా గోనెగండ్లలో ఎండ వేడికి బాహుబలి లాంటి కొండరాయికి పగుళ్లు వచ్చాయి. ఇది జరిగి నెలరోజులు గడిచిపోయింది. స్థానిక ఎస్సీ కాలనీ వాసులు ఇప్పటికి భయం గుప్పిట్లో నే జీవనం సాగిస్తున్నారు. పగుళ్లు వచ్చిన కొండరాయి ప్రస్తుతానికి ప్రమాదకరంగా మారింది. ఆ కొండరాయితో నుంచి ఎప్పుడు ఎలాంటి ముప్పు ముంచుకొస్తుందోనని కంగారు పడుతున్నారు. భానుడి ప్రతాపానికి ఎలాంటి ప్రమాదం ఎదుర్కొవాల్సి వస్తుందోనని హడలిపోతున్నారు. బిక్కుబిక్కుమంటూ ఎంతకాలం గడపాలని ఎస్సీ కాలనీవాసుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొండరాయితో ఎప్పటికైనా ప్రమాదమే అన్ని విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. దీంతో చుట్టూరా కంచె ఏర్పాటు చేశారు. చుట్టుపక్కల ప్రాంతాన్ని డేంజర్ జోన్‌గా ప్రకటించారు.అయితే అధికారులు మళ్లీ అటు వెళ్లలేదు. ఎలాంటి చర్యలు చేపట్టలేదు. దీంతో కొండరాయిని తొలగించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇటీవల కాలనీవాసులు ఆందోళనకు దిగారు. కర్నూలు- బళ్లారి రహదారిపై ధర్నా చేపట్టారు. కొండరాయిని తొలగించని అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అధికారులు హామీ ఇచ్చి ఆ తర్వాత పత్తా లేకుండా పోయారన్నారు. ఈ కొండరాయి తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తుండటంతో ఎట్టకేలకు అధికారులు స్పందించారు. ఎస్సీ కాలనీ వాసుల ఆందోళనపై 36 రోజుల తరువాత స్థానిక అధికారులు స్పందించారు. సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆధ్వర్యంలో ఒంగోలు నుండి వచ్చిన మైనింగ్ ఎక్స్పర్ట్ బృందంతో కొండారాయిని పరిశీలించారు.

కొండరాయికు ప్రస్తుతం సపోర్ట్‌గా రాడ్లు ఏర్పాటు చేస్తున్నారు. ఓవైపు నుండి కొండను చిన్నగా తొలగించనున్నారు. గ్రామస్తులు ఎవ్వరు కూడా భయపడాల్సిన అవసరం లేదని తెలిపారు. గ్రామస్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు.

# బోరుబావికి మరమ్మత్తులు చేయించిన కౌన్సిలర్ వికె రవి

**మంథని**



మంథని పట్టణంలోని 11వ వార్డ్ పరిధిలో గల నాన్ వెజ్ మార్కెట్ లోని బోర్ బావి కి బిగించిన చేతి పంపు పాడైపోవడం వల్ల ప్రజలు, మాంసాన్ని విక్రయించే వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ విషయాన్ని కౌన్సిలర్ వికె రవి దృష్టికి వ్యాపారులు తీసుకురాగా ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పెద్దపెల్లి జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ పుట్ట మధుకర్, మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ లకు ఈ విషయాన్ని తెలిపి వారి సూచనల మేరకు నాన్ వెజ్ మార్కెట్ లో బోర్ బావి చేతి పంపుకు శుక్రవారం మున్సిపల్ సిబ్బంది మెకానిక్ లతో కౌన్సిలర్ వీకే రవి దగ్గరుండి మరమ్మత్తులు చేయించారు. అవసరం అనుకుంటే ఈ బోరుబావికి కరెంటు మోటారు బిగించి సింథటిక్ వాటర్ ట్యాంక్ ను ఏర్పాటు చేసి ప్రజలకు నీటి సౌకర్యం కల్పిస్తామని కౌన్సిలర్ వీకే రవి తెలిపారు. ఈ బోరు బావి వినియోగంలోకి రావడంతో ప్రజలు, వ్యాపారస్తులు వారికి కృతజ్ఞతలు తెలిపారు

# వైఎస్ వివేకా కేసు తెలంగాణ హైకోర్టు తీర్పుపై సుప్రీం ఆశ్చర్యం

**హైదరాబాద్ :**

వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న ఎర్రగంగిరెడ్డి బెయిల్ రద్దు చేసే సమయంలో తెలంగాణ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులపై సుప్రీం కోర్టు త్రిసభ్య ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. నిందితుడిని మళ్లీ ఎప్పుడు విడుదల చేయాలో ముందే నిర్ణయించడం ఏమిటని ప్రశ్నించింది.వివేకా హత్య కేసులో ఎర్ర గంగిరెడ్డికి పులివెందుల కోర్టు 2019లో డిపాల్ట్ బెయిల్ మంజూరు చేసింది. అప్పటి నుంచి అతని బెయిల్ రద్దు కోసం సిబిఐ పలుమార్లు కోర్టును ఆశ్రయించింది. చివరకు గత నెలలో నిందితుడు సిబిఐ కోర్టులో లొంగిపోవాలని, బెయిల్ రద్దు చేసింది. అదే సమయంలో నిందితుడికి డిఫాల్ట్‌గా జులై 1న విడుదల చేయాలని సూచించింది.తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులపై వివేకా కుమార్తె సునీత సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ప్రధాన నిందితుడికి బెయిల్ మంజూరు చేస్తే సాక్ష్యాధారాలను తారు మారు చేసే ప్రమాదం ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కేసు గురువారం విచారణకు వచ్చింది. పిటిషనర్ తరపున సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు.వివేకా హత్య కేసులో నిందితుడికి బెయిల్ రద్దు చేసే సమయంలో తెలంగాణ హైకోర్టు ఆదేశాలపై సీజేఐ విస్మయం వ్యక్తం చేశారు. ప్రధాన నిందితుడిగా ఉన్న ఎర్ర గంగిరెడ్డిని జులై 1న బెయిల్‌పై విడుదల చేయాలంటూ తెలంగాణ హైకోర్టు గత నెల 27న జారీ చేసిన ఉత్తర్వుల పట్ల సుప్రీంకోర్టు ప్రధాన



న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇవేం ఉత్తర్వులంటూ విస్మయం వ్యక్తం చేశారు.ఏప్రిల్ నెల 27న తెలంగాణ హైకోర్టు ఎర్ర గంగిరెడ్డి బెయిల్‌ను రద్దు చేస్తూ.. మే 5వ తేదీ లోపు లొంగిపోవాలని ఆదేశించింది. ఈ కేసు దర్యాప్తును జూన్ 30 లోపు ముగించాలని సుప్రీంకోర్టు గడువు విధించిన నేపథ్యంలో గంగిరెడ్డిని జులై 1న పూచీకత్తు తీసుకొని బెయిల్‌పై విడుదల చేయాలని ఉత్తర్వులిచ్చింది. దీన్ని సవాల్ చేస్తూ వివేకా కుమార్తె సునీత సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ జేబీ పార్దీవాలాతో కూడిన ధర్మాసనం విచారించింది .వాదనలు ప్రారంభమైన వెంటనే సునీత తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా హైకోర్టు ఉత్తర్వుల గురించి ధర్మాసనానికి వివరించారు. ఇదో విచిత్రమైన పరిస్థితి అని పేర్కొన్నారు. దీనికి స్పందించిన సీజేఐ ఒకవైపు బెయిల్ రద్దు చేస్తూనే మరోవైపు ఫలానా రోజు విడుదల చేస్తున్నాం అని చెప్పడం ఏమిటని విస్మయం వ్యక్తం చేశారు. ఈ కేసులో నిందితుడు డీఫాల్ట్ బెయిల్‌పై ఉన్నా, దాన్ని రద్దు చేయాలని గతంలో జస్టిస్ ఎంఆర్ షా ధర్మాసనం చెబితే, ఇప్పుడు హైకోర్టు జులై 1న విడుదల చేయాలని హైకోర్టు చెప్పడమేంటని ప్రశ్నించారు. జూన్ 30వ తేదీ లోపు కేసు దర్యాప్తు పూర్తి చేయాలని సుప్రీంకోర్టు చెప్పింది కాబట్టి కావాలంటే నిందితుడు ఆ తర్వాత రెగ్యులర్ బెయిల్‌కు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.దీనిపై సిద్ధార్థ లూథ్రా స్పందిస్తూ కేసులో ఆయనకు వ్యతిరేకంగా ఉన్న సాక్ష్యాధారాలను బట్టి బెయిల్ ఇవ్వాలా, వద్దా.. అనే దానిపై ట్రయల్ కోర్టు తాను స్వతంత్రంగా ఆలోచించి నిర్ణయం తీసుకొని ఉండేదని, అలా చేసి ఉంటే బాగుండేదని పేర్కొన్నారు.పిటిషనర్ వాదనల్ని పరిగణలోకి తీసుకున్న సీజేఐ ఈ కేసులో ప్రతివాదులైన సీబీఐ, ఎర్ర గంగిరెడ్డికి నోటీసులు జారీ చేశారు. గంగిరెడ్డి ప్రస్తుతం కారాగారంలో ఉన్నందున జైలు సూపరింటెండెంట్‌కు నోటీసులు జారీ చేయాలని సూచించారు. కేసు విచారణను జూన్ మొదటి వారానికి వాయిదా వేశారు. జూన్‌లో వేసవి సెలవుల ధర్మాసనం గంగిరెడ్డి వ్యవహారంపై దాకలైన పిటిషన్ విచారిస్తుందని వెల్లడించారు.

# ఆంధ్ర - తమిళనాడులో ఆపరేషన్ గజ సక్సెస్

**కుప్పం**

ఆంధ్ర - తమిళనాడు సరిహద్దులో సంచరిస్తూ ప్రజల ప్రాణాలు తీస్తున్న మదపుటేనుగులను అధికారులు ఎట్టకేలకు అదుపు చేసారు. ఆపరేషన్ గజ పేరుతో మూడు ట్రైనీ ఏనుగులును రంగంలోకి దింపారు. తమిళనాడు రాష్ట్రం ఊటీ నుండి మూడు ట్రైనీ ఏనుగులు చిన్నతంబి, లేచి, విల్సన్ లను తిరుపత్తూరు తీసుకువచ్చారు. ఈ ట్రైన్డ్ ఏనుగులు మదపుటేనుగులను ఉపయోగించారు. ఊటీకి చెందిన అటవీ అధికారి రాజేష్ నేతృత్వంలో అన్నామలై రిజర్వ్ ఫారెస్ట్ బృందంచే ఆపరేషన్ గజకు శ్రీకారం చుట్టారు. రెండు మధుపుటేనుగు కు మత్తుమందు ఇచ్చి బంధించారు. అటవీ ప్రాంతంలో మత్తులో పడి ఉన్న ఏనుగులను ట్రైనీ ఏనుగుల సాయంతో బంధించారు. ఈ మదపుటేనుగులు తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరిలో నలుగురిని తొక్కి చంపి.. చిత్తూరు జిల్లా కుప్పం మండలంలో ఇద్దరు ప్రాణాలు తీసిన విషయం తెలిసిందే. కుప్పం సరిహద్దులోని తిరుపత్తూరు జిల్లా నాట్రంపల్లి జోలార్ పేట పరిసర ప్రాంతాల్లో వారం రోజులుగా బీభత్సం సృష్టించాయి.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

**కూకట్ పల్లి**

కూకట్పల్లి ఓల్డ్ నిజాంపేట్ గ్రామానికి చెందిన దివ్య ఆమెతోపాటు మరో కొంతమంది స్నేహితులతో కలిసి బ్యాచిలర్ పార్టీ నిమిత్తం సిబిఐటి నుంచి ఖానాపూర్ వైపు టిఫిన్ చేసేందుకు వెళ్లి తిరిగి వస్తుండగా పోచమ్మ గుడి దేవాలయం వద్ద నిలిచి ఉన్న టీఎస్ జీరో సెవెన్ యు కె 9738 గల లారీని అతివేగంగా వచ్చి ఢీకొట్టారు ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఏడుగురిలో ముగ్గురు దివ్యతో పాటు మరో ఇద్దరు ఒక అమ్మాయి ఒక అబ్బాయి దుర్మరణం చెందారు, మిగతా నలుగురు పరిస్థితి తీవ్ర విషయం విషమంగా ఉండడంతో విషయాన్ని గమనించిన స్థానికులు వారిని స్థానిక ప్రైవేటు ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు అందులో ముగ్గురు పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మృతుల వివరాలు , గాయపడిన వారి వివరాలను తెలియాల్సి ఉంది

## గోదావరిలో దూకి యువకుడి ఆత్మహత్య

**భద్రాద్రి**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం సున్నం బట్టి గ్రామం వద్ద ఒక యువకుడు గోదావరిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అర్ధరాత్రి వరకు సెల్ ఫోన్లో చాటింగ్ చేస్తున్నాడని చల్లా లక్ష్మణ్ ను తల్లిదండ్రులు మందలించడంతో మృతుడు గురువారం తెల్లవారుజామున ఇంటినుంచి వెళ్లిపోయాడు. శుక్రవారం ఉదయం సున్నం బట్టి గ్రామం వద్ద గోదావరిలో మృతదేహం లభ్యం అయింది.

## కామపిశాచి అంటూ ఎమ్మెల్యే పై ఫ్లెక్సీలు

**హైదరాబాద్**

బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పై హైదారాబాద్ లో బ్యానర్లు వెలసాయి. వివిధ ఆరోపణ లతో అరిజన్ డెయిరీ పేరుతో బ్యానర్లు ఫ్లెక్సీలు కనిపించాయి. బీ ఆర్ ఎస్ భవన్, పలు మీడియా సంస్థల కార్యాలయాల సమీపంలో ఫ్లెక్సీలను కట్టారు. దాంతో పాటు హైదరాబాదులో పలు చౌరస్తాలో లలో ఫ్లెక్సీలు కలకలం రేపాయి.

## మన్యం లో భారీ వర్షం

**పార్వతీపురం**

మన్యం జిల్లా పరిసర ప్రాంతాల్లో ఈదురు గాలులతో కుడిన భారీ వర్షం కురిసింది భయంకరమైన ఈదురు గాలుల కారణంగా పార్వతీపురంలో ఉన్న రెండు రైల్వే స్టేషన్లల్లో ఎలక్ట్రికల్ లైన్ల పై చెట్టు కొమ్మలు తెగి పడటంతో, పట్టాలు పై వైర్లు తెగిపడ్డాయి. వైర్లు తెగిన కారణంగా రెండు వైపులా కొన్ని గంటల పాటు రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ కారణంగా స్టేషన్ లోనికి ప్రయాణికులను వెళ్లకుండా సిబ్బంది నిలిపివేసారు. అలేగే పట్టణంలో భారీ వర్షం, ఈదురు గాలులు కారణంగా అక్కడక్కడా విద్యుత్ వైర్లు పై చెట్టు కొమ్మలు తెగిపడ్డాయి. పాత బస్టాండ్ వద్ద ప్రధాన రహదారిపై వర్షంపు వరద నీరు నిలిచింది.

## దర్శిలో భారీ వర్షం

**ఒంగోలు**

ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది.. ఒక్కసారిగా కురిసిన భారీ వర్షంతో కురిచేడు మండలం బోధనంపాడు సమీపంలో భారీ వృక్షాలు రోడ్లపై విరిగిపడ్డాయి. కురిచేడు దర్శి ప్రధాన రహదారి కావడంతో భోదనంపాడు సమీపంలో వాహనాలు భారీగా నిలిచాయి. రోడ్లపై విరిగిపడ్డ చెట్లతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిచోట్ల రేకుల ఇల్ల పై కప్పులు లేచిపోయాయి. విరిగిపడ్డ చెట్లను తొలగించి వాహనాలను త్వరగా పంపించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

**సూర్యాపేట**

సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండల కేంద్రంలో.. ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ ఆద్వర్యంలో.. బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ప్రారంభమైంది. గత తొమ్మిదేళ్ల కాలంలో.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టారని.. ఇప్పుడు దేశం అంతా తెలంగాణ వైపు చూస్తుందని.. ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ అన్నారు. తిరుమలగిరి సెంటర్ నుంచి భారీ ర్యాలీగా తీసి.. కిషోర్ నివాసం సమీపంలో చేపట్టిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో.. ఎంపి బడుగుల లింగయ్య, జడ్పీ చైర్మన్ దీపిక సహ పలువురు నాయకులు, వందల సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వామి సన్నిధిలో భక్తులు అమావాస్య పూజలు

**కౌతాళం**

ప్రముఖ పుణ్య క్షేత్రము అయిన ఈరన్న స్వామి శుక్రవారము అమావాస్య విశేష దినోత్సవం సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. కోరిన వారికి కోరికలు నెరవేర్చే కొలిచే కొంగు బంగారం ఈరన్న స్వామి. భక్తుల పాలిట కోరిన కోర్కెలు తీర్చే కల్ప వృక్షం స్వామి వారి విశేష దినోత్సవన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు విశేష పూజలు నిర్వహించారు. స్వామి వారి మూల విరాట్ ను పూలు వెండి ఆభరణాలు తో అలంకరించారు. ఉదయం అరు గంటల సుప్రభాత సేవ నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు మంగళ హారతి నిర్యహించరు. ప్రత్యేక రుసుము చెల్లించి అనుమతి పొందిన భక్తుల సమక్షంలో ఎనిమిది నుంచి పది వరకు అవినేటి మండపంలో స్వామి వారికి పంచామృత అభిషేకలు సాయంత్రం ఆరు నుంచి ఎనిమిది వరకు ధ్వజ స్థంభం వద్ద ప్రకరోత్సవాలు నిర్వహించారు.

# ఖమ్మంలో ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు బ్రేక్

**ఖమ్మం :**

ఖమ్మంలో ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల రోజున ప్రారంభించాలనుకున్న ఎన్టీఆర్ విగ్రహ ప్రతిష్టాపనపై హైకోర్టు స్టే విధించింది. తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకు విగ్రహం ఏర్పాటు చేయకూడదని ఆదేశాలు జారీ చేసింది. కృష్ణుడి రూపంలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ హైకోర్టులో మొత్తం 14 పిటిషన్స్ దాఖలయ్యాయి. శ్రీ కృష్ణ ఏంఇ, అదిభట్ల కళాపీఠం, భారతీయ యాదవ్ సంఘం వంటి సంస్థలు పిటిషన్లు వేశాయి. ఖమ్మంలోని 'లకారం ట్యాంక్‌బండ్‌పై' కృష్ణుడి రూపంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనుకున్నారు. ఇందు కోసం దాదాపుగా వంద అడుగుల ఎన్టీఆర్ విగ్రహాన్ని రెడీ చేయించారు. 28వ తేదీన ఈ విగ్రహావిష్కరణకు 'జూనియర్ ఎన్టీఆర్' ముఖ్య అతిథిగా పాల్గొనాల్సి ఉది. మంత్రి పువ్వాడ అజయ్ సారథ్యంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. దీనిపై హిందూ, యాదవ సంఘాలు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ఎన్టీఆర్‌ను కృష్ణుడి రూపంలో పెట్టడంతో భవిష్యత్ తరాల వారు ఎన్టీఆరే కృష్ణుడు అనుకునే ప్రమాదం ఉందని, హిందూ యాదవ సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. ఎన్టీఆర్‌ను మహానటుడుగా, అభిమాన నాయకునిగా అభిమానించినా భగవంతుని స్థాయిలో పోల్చరాదని వారంటున్నారు. యాదవ, కమ్మ సంఘాల వారి ఓట్ల కోసమే ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. వారే కోర్టులకు వెళ్లారు. సినీ నటి కరాటే కళ్యాణి కూడా ఈ విగ్రహావిష్కరణకు వ్యతిరేకంగా ప్రకటనలు చేశారు. ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయం ముందు ఆధ్వర్యంలో హిందూ, యాదవ ఆందోళన కూడా నిర్వహించారు.. జిల్లా జాయింట్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రాలు సమర్పించారు..ప్రభుత్వ స్థలం లో ప్రైవేట్ కార్యక్రమం కు ఎలా అనుమతి ఇచ్చారు..అని ప్రశ్నించారు. అయితే కరాటే కళ్యాణి అభ్యంతరాలను ఖమ్మం బీఆర్ఎస్ లో ఉన్న యాదవ ప్రతినిధులు ఖండించారు. ఖమ్మం లో కుల, మతాల మధ్య చిచ్చు పెట్టేలా ఆమె వ్యవహరిస్తుందని బి ఆర్ ఎస్ యాదవ ప్రతినిది పగడాల నాగరాజు తెలిపారు. ఖమ్మం లో ఉన్న యాదవులు ఎవరిని ఆమె సంప్రదించలేదని.. ఆమె వెనుక ఎవరో ఉండి రాజకీయ కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు.. సూట్ కేసు ల్లో డబ్బులు తీసుకొని.. అనవసర రాద్దాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారుశ్రీ కృష్ణుడు రూపం లో ఎన్టీఆర్ విగ్రహం పెట్టడం మాకు ఎలాంటి అభ్యంతరం లేదని కొంత మంది యాదవ సంఘం నేతలు చెబుతున్నారు. విగ్రహ ఏర్పాటు పై రాజకీయం చేయడం తగదంటున్నారు. ఈ వివాదం ఇలా కొనసాగుతూండగానే.. కోర్టు స్టే ఇవ్వడంతో.. నిర్వాహకులు ఏం చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. 28న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జరగనున్నాయి. ఆ రోజున ప్రారంభిస్తే గొప్పగా ఉంటుందని అనుకుంటున్నారు. న్యాయపరమైన అడ్డంకులు రావడంతో ఏం చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

# మరో రెండు వారాలు... మంటలే

**అదిలాబాద్ :**

రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 7 గంటల నుంచి సూర్యుడు నిప్పులు చెరుగుతున్నాడు. ఇక మధ్యాహ్న సమయంలో అయితే అడుగు బయట పెట్టాలంటనే జనాలు జంకుతున్నారు. నిప్పుల కొలిమిలో కాలు పెట్టినట్లుగా ఫీలవుతున్నారు. అత్యవసరం అయితే తప్ప మధ్యాహ్నం ఎవరూ బయటకు రావడం లేదు. గత వారం రోజులుగా రాష్ట్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల కారణంగా వడదెబ్బకు గురై బుధవారం ఒక్కరోజే ఇద్దరు చనిపోయారు. దాదాపు 47 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అవుతుంది. రానున్న రోజుల్లో ఎండలు మరింత తీవ్రం అవుతాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. మే 31వ తేదీ వరకు చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. ఎండ వేడిని తట్టుకోలేక జనాలు భయంతో ఇంట్లోనే ఉండిపోతున్నారు. ముఖ్యంగా జంట నగరాల్లోని రోడ్లన్నీనిర్మానుష్యంగా మారిపోయాయి. రోజురోజుకూ ఎండ తీవ్రత మరింత పెరుగుతోంది. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 3 గంటల వరకు ఎప్పుడూ రద్దీగా ఉండే గ్రేటర్ రోడ్లు కూడా వాహనదారులు లేక వెలవెలబోతున్నాయి. సాధారణం కన్నా రెండు నుంచి మూడు డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉత్తర, ఈశాన్య, తూర్పు తెలంగాణ జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రత నమోదు అవుతున్నట్లు హైదరాబాద్ వాతావరణ శాఖ



సంచాలకులు డాక్టర్ నాగరత్న తెలిపారు. ఈనెల 19వ తేదీ నుంచి వేడి వాతావరణంతో పాటు గరిష్ట ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వివరించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా పొడి వాతావరణం ఉంటుందని గరిష్ట ఉష్ణోగ్రతల్లో 2 నుంచి 3 డిగ్రీల పెరుగుదల ఉంటుందని పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా వడదెబ్బ తాకి బుధవారం రోజు ఇద్దరు మృతి చెందారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం గుర్తూరులో మత్స్యకారుడు 30 ఏళ్ల పెసర రాజు స్థానిక పెద్ద చెరువులో చేపల వేటకు వెళ్లి వడదెబ్బకు గురయ్యాడు. గమనించిన స్థానికులు ప్రైవేటు దవాఖానకు తరలిస్తుండగా.. మార్గమధ్యంలో మృతి చెందాడు. మరో ఘటనలో వరంగల్ జిల్లా సంగెం మండలం గవిచర్లకు చెందిన పావని కూలీ పనులకు వెళ్లి అక్కడే ప్రాణాలు కోల్పోయింది. 28 ఏళ్ల వయసున్న ఆమె.. ఎండ తీవ్రత తట్టుకోలేక వాంతులు, విరేచనాలు చేసుకుంది. ఆ తర్వాత ఆస్పత్రికి తరలించే లోపే ప్రాణాలు కోల్పోయింది. అలాగే మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోని గున్నెపల్లి శివారులో వ్యవసాయ మోటార్ల కోసం ఏర్పాటు చేసిన 100 కేవీ విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ బుధవారం ఎండ తీవ్రతకు ఇన్సులేటర్ పగిలి లీకై మంటలు చెలరేగాయి. విద్యుత్ సిబ్బంది వచ్చే సరికే ట్రాన్స్ ఫార్మర్ పూర్తిగా కాలిపోయింది. అలాగే జగిత్యాల జిల్లా కోరుట్ల శివారులో జాతీయ రహదారిపై ఓ కారు దగ్ధం అయింది. కోరుట్ల వైపు వస్తుండగా స్థానిక పాలిటెక్నిక్ కళాశాల వద్ద ఏసీలో మంటలు రావడం గుర్తించిన డ్రైవర్ వెంటనే బయటకు వచ్చి ప్రాణాలు కాపాడుకున్నాడు. క్షణాల్లోనే మంటలు ఉవ్వెతున ఎగిసి కారును చుట్టుముట్టాయి. అగ్నిమాపక సిబ్బంది వెంటనే రంగంలోకి దిగి మంటలు ఆర్పేశారు.

# తెలంగాణలో కర్ణాటక ఎన్నికల ఫలితాల ఎఫెక్ట్

**హైదరాబాద్ :**

కర్ణాటకలో ఎన్నిక ఫలితాల ఎఫెక్ట్.. తెలంగాణలో మెల్లమెల్లగా కనిపిస్తోంది. రాష్ట్రంలో ఆ పార్టీ జోరు పెంచుతున్నట్టు కనిపిస్తోంది. తాజాగా రేవంత్ చేసిన వ్యాఖ్యలు చూస్తుంటే ఘర్‌వాపసీ పాలిటిక్స్‌కు పునాది పడినట్టు తెలుస్తోంది. క్షణికావేశంలో పార్టీని వీడినవారంతా మళ్లీ రావాలంటూ రేవంత్ రెడ్డి బహిరంగంగా పిలుపునిచ్చారు. నన్ను తిట్టినా పర్లేదు.. తెలంగాణకోసం కలిసి పనిచేద్దామంటూ.. వివేక్, రాజగోపాల్‌రెడ్డి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి వంటి కీలక నేతలను రేవంత్ ఆహ్వానించడం చర్చనీయమైంది. కాంగ్రెస్ పార్టీ పనైపోయిందనుకుని దూరంగా జరిగినవాళ్లంతా ఇప్పుడు మళ్లీ హస్తం వైపు మొగ్గు చూపుతున్నట్లు కనిపిస్తోంది. అంతేకాదు.. టీమ్‌వర్క్‌గా పనిచేస్తే విజయం సాధించడం పెద్ద విషయం కాదనే తత్వం కర్ణాటక ఎన్నికలతో బోధపడినట్లు స్పష్టమవుతోంది. నాలుగు మెట్లు దిగేందుకు తాను సిద్ధమంటూ తాజాగా రేవంత్ చేసిన వ్యాఖ్యలు ఆ కోవలోకే వస్తాయ్. ఏడాది క్రితం పార్టీ వీడి.. బీజేపీలో చేరిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ నుంచి తనకు ఆహ్వానం ఉన్నమాట వాస్తమేనంటూ చేసిన వ్యాఖ్యలు చర్చకు దారితీస్తే.. ఇప్పుడు రేవంత్ చెప్పిన మాటలు దానికి మరింత బలాన్నిచ్చాయ్. తమ్ముడు రాజగోపాల్ రెడ్డి ఇలా అంటే.. అన్న వెంకట్ రెడ్డి వ్యాఖ్యలు సైతం అలానే ఉన్నాయి. సీఎం పదవి రేసులో తాను లేనంటూ.. నిన్ననే స్పష్టం ఇచ్చారు వెంకట్‌రెడ్డి. తెలంగాణ కాంగ్రెస్‌లో వర్గపోరు లేదనీ.. తామంతా కలిసే ఉన్నామనీ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు.మరో వైపు మాజీ మంత్రి, బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ త్వరలోనే బీజేపీకి గుడ్‌బై చెబుతారంటూ పుకార్లు షికార్లు చేస్తున్నాయి. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ఆయన కాంగ్రెస్ వైపు మొగ్గుచూపుతున్నారన్నది ఆ పుకార్ల సారాంశం. తెలంగాణ రాజకీయ వర్గాల్లో ఇది హాట్ టాపిక్‌గా మారింది. పార్టీ రాష్ట్రాధ్యక్షుడు బండి సంజయ్ వ్యవహార తీరుపై ఢిల్లీలోని పార్టీ పెద్దలకు ఈటల ఫిర్యాదు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈ కథనాలపై ట్విట్టర్ వేదికగా ఈటల స్పందించారు. తాను పార్టీ మారనున్నట్లు కొన్ని పత్రికల్లో వచ్చిన కథనాలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఈటల రాజేందర్ తెలిపారు. నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు నియంతృత్వ కేసీఆర్ సర్కారును అంతమొందించడమే తన లక్ష్యమని అన్నారు. కేసీఆర్‌ను గద్దె దించడం ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా సార్థ్యంలో నడుస్తున్న బీజేపీతోనే సాధ్యమన్నారు. బీజేపీ నాయకుల మధ్య ఎలాంటి విబేధాలు లేవని ఈటల స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు నేతలందరూ సమిష్టిగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు. పదేపదే పార్టీలు మారడం తన విధానం కాదన్నారు. పార్టీ మారుతున్నట్లు తనను సంప్రదిం చకుండానే కథనాలు ప్రచురిం చడం సరైన పద్ధతి కాదన్నారు.

## సెంటు స్థలాల పేరుతో పేదలను నట్టేట ముంచుతున్న జగన్ రెడ్డి

**గుంటూరు**

సెంటు స్థలాల పేరుతో వేలాది మంది పేదలను జగన్మోహన్ రెడ్డి మోసం చేస్తూ నట్టేట ముంచుతున్నారని పొన్నూరు తెలుగుదేశం పార్టీ శ్రేణులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పేదలకు కనీసం మూడు సెంట్లు ఇవ్వాలన్నదే తెలుగుదేశం విధానం. జగన్ కు మాత్రం వందలాది ఎకరాల్లో ప్యాలస్లు కావాలి, పేదలకు మాత్రం మూడు సెంట్లు స్థలం కూడా ఇంటికి ఇవ్వరా?... సెంటు స్థలంలో ఇల్లు ఎలా నిర్మించుకుంటారు, అది కాకుండా హక్కులు లేని సెంటు స్థలాలు ఇచ్చి పేదలను నిట్ట నిలువునా మోసం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారు వైకాపా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే... ప్రశ్నించినందుకు ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. దీనిని నిరసిస్తూ ఈరోజు పొన్నూరు సెంటర్లో పేదల ద్రోహి అయిన జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు పట్టణ మరియు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మృతదేహానికి జన్మదిన వేడుకలు

**ఆసిఫాబాద్**

జన్మదినం అంటే చాలు ఎంతో వేడుకగా జరుపుకుంటారు. బెలూన్ల డెకోరేషన్, కేక్ కటింగ్, దోస్తుల మజాకులు, పెద్దల ఆశీర్వాదాలు ఇలా ఎంతో సరదాగా జరుపుకుంటారు. కాని ఇక్కడ మాత్రం ఓ తల్లిదండ్రులు, మిత్రులు, కుటుంబ సభ్యులు శోకతప్త హృదయాలతో కన్నీటి వీడ్కోలు పలుకుతూ తమను వీడి అనంత లోకాలకు వెళ్ళిన కుమారునికి జన్మదిన వేడుకలు చేశారు. స్నేహితులు తమ చిరకాల మిత్రునికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కొమురంభీం జిల్లా ఆసిఫాబాద్ మండలంలోని బాబాపూర్ గ్రామానికి చెందిన 10 వ తరగతి విద్యార్థి సి హెచ్ సచిన్ (16) గుండే పోటుతో నిన్న మృతి చెందాడు. కాగా మరుసటి రోజే సచిన్ పుట్టిన రోజు కావడంతో రాత్రి 12 గంటలకు మృతి చెందిన సచిన్ చేతితో కేక్ కట్ చేయించి జన్మదిన వేడుకలను కుటుంబ సభ్యులు జరిపించారు. అక్కడ ఉన్నవారందరూ సచిన్ కు జన్మదిన శుభాకాంక్షలతో పాటు కంట నీరు పెట్టుకున్నారు.

## మన ఊరు మనబడి పనుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు -జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**జయశంకర్ భూపాలపల్లి**

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మనఊరు మనబడి కార్యక్రమంలో జిల్లాలోని 149 పాఠశాలను ఎంపిక చేసి అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయా పాటశాలల్లో జరుగుతున్న పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ మండలాల వారిగా పాఠశాలల్లో నిర్మాణం లో ఉన్న అదనపు తరగతి గదులు, త్రాగునీరు, మరుగుదొడ్ల నిర్మాణం, కాంపౌండ్ వాల్స్, తరగతి గదుల్లో ఫ్లోరింగ్ తదితర పెండింగులో ఉన్న పనులను మే 31 లోగా పూర్తిచేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయడం లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ అన్నారు ఈ కార్యక్రమంలో జెడ్పీ సి ఈ ఓ విజయ లక్ష్మి మండల ప్రత్యేక అధికారులు, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, విద్యా శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కర్నాటక ఫలితాలే తెలంగాణ లోనూ

**హైదరాబాద్**

టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి ఒక ప్రజాస్వామిక ఆపిల్ చేశారు. ఇది రాజకీయ ఎత్తుగడ కాదు. అందరినీ కలుపుకొని పోవడం కోసం పది మెట్లు అయిన దిగుతాను అన్నాడు రేవంత్ రెడ్డి. పరాయి పార్టీలోకి వెళ్ళిన చాలా మంది ఇబ్బందులు పడుతున్నారు. అందుకే సొంత ఇంటికి రమ్మని పిలిచారని టీపీసీసీ జనరల్ సెక్రటరీ అద్దంకి దయాకర్ అన్నారు. ఎలాంటి బేషజలకు పోకుండా పార్టీలో జాయిన్ కావచ్చు. కర్ణాటక ఫలితలే ఇక్కడ కూడా వొస్తాయి. ముఖ్యమంత్రికి ఓటమి భయం పట్టుకుంది అందుకే వరస మీటింగ్ లు పెడుతున్నారని అయన అన్నారు.

## తెలుగు గంగ కాలువలో బాలుడు గల్లంతు

**నెల్లూరు**

నెల్లూరు జిల్లా రాపూరు మండలం సిద్దవరం గ్రామం వద్ద తెలుగుగంగ కాలువలో వాసు (12) బాలుడు గల్లంతు అయ్యాడు. పొదలకూరు మండలం ఊట్లపాలెం గ్రామానికి చెందిన వాసు గోవింద మాల ధరించి గ్రామస్థులతో కలిసి ఆటో లో దైవ దర్శనానికి వెళ్తూ రాపూరు మండలం సిద్దవరం గ్రామ సమీపంలో తెలుగుగం కాలు వద్ద కాలకృత్యాలు తీర్చుకునే దానికి ఆటో ఆపి తెలుగుగంగ కాలువ వద్ద నీటిలో దిగి కాలుజారి కాలువలో గల్లంతయినట్టు సమాచారం. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్ని మాపక శాఖ సిబ్బంది బాలుడు కోసం గాలింపు చర్యలు చేపట్టారు..

## రాజగోపురం నిర్మాణంనకు విరాళాలు

**కౌతాళం**

మండలంలోని ఉరుకుందలో వెలసిన శ్రీ నరసింహ ఈరన్నస్వామి దేవస్థానం రాజగోపురం కొరకు నంద్యాల వాస్తవ్యులు వీరేశ్ కుమార్, వారి తల్లిదండ్రులు లేట్ తాండ్రపాటి కృష్ణమూర్తి మరియు టి రామచంద్రమ్మ పేరు మీద రూ. 100,000 చెక్కు రూపంలో శుక్రవారం విరాళంగా అందజేశారు.మరియు కర్నూలు వాస్తవ్యులు నాగేంద్రప్రసాద్ 2 లక్షల రూపాయలు చెక్కు రూపంలో ఆలయ అధికారులు అందించారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు శ్రీ స్వామి

# అందుబాటులోకి 24.60 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు

**హైదరాబాద్ :**

రాబోయే వానాకాలం సీజన్‌లో 24.60 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను అందుబాటులో ఉంచాలని వ్యవసాయశాఖ నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర ఎరువుల ప్ర ణాళికను ఖరారు చేసింది. రాష్ట్రం పంపిన ప్రతిపాదనలకు కేంద్రం ఆమోదం తెలిపిందని వ్యవసాయ వర్గాలు వెల్లడించాయి. కేంద్రం కేటాయించిన ఎరువులు వానాకాలం సీజన్‌కు పూర్తిస్థాయిలో సరిపోతాయని తెలిపాయి.ఎరువుల్లో అత్యధికంగా 9.50 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించారు. 9.40 లక్షల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులను, 2.30 లక్షల మెట్రిక్ టన్నుల డీఏపీ, 1.25 లక్షల మెట్రిక్ టన్నుల పొటాష్, లక్ష మెట్రిక్ టన్నుల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్‌ను కేటాయించినట్లు వ్యవసాయశాఖ తెలిపింది.కాగా, ఏడాది కేడాదికి యూరియా వాడకం తగ్గుతోందని అధికారులు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పచ్చరొట్ట విత్తనాలను సరఫరా చేయడం వల్ల, గతం కంటే ఐదారు వేల మెట్రిక్ టన్నుల యూరియా వాడకం తగ్గుతోందంటున్నారు. వచ్చే నెల మొదటి వారంలో వానాకాలం సీజన్ ప్రారంభం కానుంది. ఒక వర్షం పడితే చాలు రైతులు దుక్కులు దున్నుతారు. దీంతో ముందస్తుగా మొదటి దఫా ఎరువులను మండలాలకు సరఫరా చేసినట్లు వ్యవసాయశాఖ వెల్లడించింది. మండలాల్లోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (ప్యాక్స్), ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల ద్వారా ఎరువులను సరఫరా చేశారు.రైతులకు ఎరువులు నిత్యం అందుబాటు లో ఉండేలా చూడాలని ప్యాక్స్, రైతు సేవా కేంద్రాలను వ్యవసాయశాఖ ఆదేశించింది. ఎరు వుల కొరత రాకుండా, ఎక్కడా బ్లాక్ మార్కెటింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది. కాగా, ఎరువులను రేక్ పాయింట్ల నుంచి రవాణా చేసేందుకు మార్క్‌ఫెడ్ ఇటీవల ప్రైవేట్ ఏజెన్సీలను ఎంపిక చేసింది.మొత్తం 20 రేక్ పాయింట్ల నుంచి ఎరువులను తీసుకెళ్లేందుకు మూడు ఏజెన్సీలకు అవకాశం ఇచ్చింది. అందులో ఒక ఏజెన్సీకే 18 రేక్ పాయింట్లు వచ్చాయి. మిగిలిన రెండు రేక్ పాయింట్లు మరో రెండు ఏజెన్సీలకు ఒక్కొక్కటి చొప్పున ఇచ్చారు. ఎరువుల రవాణా కోసం రూ. 96 కోట్లు ఖర్చు కానుంది.

# తెరపైకి బీసీ సీఎం డిమాండ్

**నల్గొండ :**

కొన్నేళ్లుగా ఉమ్మడి నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీలో రెడ్ల ఆధిపత్యమే సాగుతోందనే వెర్షన్ వినిపిస్తోంది. కానీ ఈ సారి మాత్రం బీసీలకు మూడు సీట్లు కేటాయించాలని, ఆ సామాజిక వర్గానికి చెందిన సీనియర్లు ప్రతిపాదన పెట్టారు. ఇటీవల నల్గొండలో రేవంత్ హాజరైన నిరుద్యోగ సభలో బీసీలకు సీట్లు ఇవ్వాలని స్టేజ్ పైనే వీహెచ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన కామెంట్స్ ను సీరియస్ గా తీసుకున్న బీసీ సామాజిక వర్గానికి చెందిన నేతలు మరింత దూకుడు పెంచారు.ఎస్సీ, ఎస్టీ రిజర్వుడ్ సెగ్మెంట్లు మినహాయిస్తే మిగిలినవి 9 అసెంబ్లీ స్థానాలు. ఇందులో కోదాడ, హుజూర్ నగర్ సెగ్మెంట్ లు ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతిలోనే ఉన్నాయి. ఉత్తమ్ హుజూర్ నగర్ పై కన్నేయగా, కోదాడ సీటును తన సతీమణి పద్మావతికి ఇప్పించాలని పట్టుపడుతున్నారాయన. నాగార్జున సాగర్, మిర్యాలగూడ సెగ్మెంట్లపై ఆల్రెడీ కుందూరు జానారెడ్డి కర్చీఫ్ వేశారు. సాగర్లో ఈసారి తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు జానారెడ్డి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటుండగా, తనయుల్లో ఒకరికి మిర్యాలగూడ టికెట్ ఇప్పించాలని ప్రయత్నిస్తున్నారు. ఇది కుదరని పక్షంలో మిర్యాలగూడ టికెట్ బత్తుల లక్ష్మారెడ్డికి టికెట్ దక్కే అవకాశాలున్నాయి. అంతేగానీ వీరిద్దరినీ కాదని మరొకరికి టికెట్ వచ్చే ఛాన్స్ లేదనే చెప్పాలి.నల్గొండలో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కాదని మరొకరికి టికెట్ దక్కడం ఇంపాజిబుల్. సూర్యాపేటలో ఆర్.దామోదర్ రెడ్డి మరియు పటేల్ రమేష్ రెడ్డి లు టికెట్ కోసం పోటీ పడుతున్నారు. ఇక భువనగిరి లో కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కాదని.. మరొకరికి టికెట్ కేటాయించే ఛాన్స్ లేదు. ఇక మిగిలిన ఆలేరు నియోజకవర్గంలో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన స్ట్రాంగ్ ఉన్న లీడర్ లేకపోవడం తో బీసీ నేత బీర్ల ఐలయ్యకు టికెట్ దాదాపు ఖరారైనటే.మునుగోడు నియోజకవర్గంలో మొన్నటి ఉప ఎన్నికల్లో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన పాల్వాయి స్రవంతి బరిలో దిగిన విషయం తెలిసిందే. ఈసారి ఇదే సామాజిక వర్గానికి చెందిన చలమల్ల కృష్ణారెడ్డి కూడా టికెట్ కోసం గట్టిగా ట్రై చేస్తున్నారు . ఇటు పీసీసీ చీఫ్ రేవంత్ చలమల్లను ఎంకరేజ్ చేస్తుండగా,స్రవంతికి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,ఉత్తమ్ కుమార్ రెడ్డి ల ప్రోత్సాహం ఉంది. బీసీ ఈక్వేషన్ లో పీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ కూడా మునుగోడులో తొడ గొట్టెందుకు ఉవ్విళ్లూరుతున్నారు.అసెంబ్లీ స్థానాల్లో హైకమాండ్ హ్యాండిస్తే, పార్లమెంట్ స్థానాన్ని వదులుకోవద్దనే ప్లాన్ తో కూడా ఉన్నారట బీసీ నేతలు. ప్రస్తుతం ఎంపీలుగా ఉన్నకోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి లు అసెంబ్లీ స్థానాలపై గురి పెట్టారు. ప్రస్తుతం ఈ స్థానాలకు వేకెన్సీ ఉంది. గెలుపు గుర్రాల వేటలో సామాజిక ఈక్వేషన్స్ ను కాంగ్రెస్ పార్టీ పరిగణనలోకి తీసుకుంటుందో లేదో చూడాలి.

# ఇబ్రహీంపట్నం లో ఘరానా కిడ్నాప్

**కలకలం రేపుతున్న నాలుగు నెలల చిన్నారి కిడ్నాప్**

**ఇళ్ల స్థలం ఇప్పిస్తానని నమ్మబలికిన గుర్తు తెలియని మహిళ**

**బాధితురాలిని విజయవాడ నుంచి కొండపల్లి తీసుకొచ్చి పసిబిడ్డను కిడ్నాప్ చేసిన వైనం**



**కొండపల్లి**

నాలుగు నెలల పసిబిడ్డ కిడ్నాప్ స్థానికంగా కలకలం సృష్టించింది. పోలీసుల కథనం ప్రకారం విజయవాడ హనుమాన్ పేటలో ఫుట్ పాత్ పై నివసిస్తున్న భార్యాభర్తలు ముద్దాని రాముడు, కోటమ్మ చిత్తు కాగితాలు ఏరుకుని జీవనం సాగిస్తున్నారు. బుధవారం రాత్రి కోటమ్మకు ఓ గుర్తు తెలియని మహిళ పరిచయమైంది. రేషన్ కార్డు, ఇళ్ల స్థలం ఇప్పిస్తానని నమ్మబలికింది. వీటి కోసం తనతో కలిసి రావాలని కోరింది. దీంతో కోటమ్మ ఆ మహిళను నమ్మింది. గురువారం హనుమాన్ పేట నుంచి కోటమ్మ నాలుగు నెలల బిడ్డ జాన్ పాల్ ను తీసుకొని ఆ మహిళతో కలిసి ఆటోలో మార్కెట్ వరకు వచ్చింది. అక్కడి నుంచి మరో ఆటోలో గొల్లపూడి వచ్చారు. అక్కడి నుంచి ఇబ్రహీంపట్నం, అక్కడి నుంచి కొండపల్లి ఖిల్లా రోడ్డు వరకు ఆ గుర్తు తెలియని మహిళ ఆటోలు మార్చిమార్చి తీసుకొచ్చింది. కొండపల్లి ఖిల్లా రోడ్డు సెంటర్ లో వేచి ఉన్న వీరి వద్దకు బైక్ పై గుర్తు తెలియని వ్యక్తి వచ్చాడు. గుర్తు తెలియని మహిళ తన సోదరి అని దగ్గరలో పనిచూసుకొని కొద్ది సేపటిలో వస్తాం.. అప్పటి వరకు వేచి ఉండమని కోటమ్మకు చెప్పాడు. బాబు ఏడవకుండా తీసుకెళ్లి తీసుకొస్తామని నమ్మబలికారు. కోటమ్మ దగ్గర ఉన్న బ్యాంకు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, పసిబిడ్డ జనన ధ్రువీకరణ పత్రాలతో పాటు బిడ్డను తీసుకొని బైక్ పై వెళ్లిపోయారు. ఎంతసేపటికీ తిరిగి రాకపోవడంతో కోటమ్మ పరిసర ప్రాంతాల్లో వెతికింది. గుర్తు తెలియని వ్యక్తుల ఆచూకీ లభించకపోవడంతో సాయంత్రం ఆమె భర్తతో కలిసి ఇబ్రహీంపట్నం పోలీసులను ఆశ్రయించింది. కిడ్నాప్ కేసు నమోదు చేసిన పోలీసులు పసిబిడ్డ ఆచూకీ కనుగొనేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సీఐ పి.శ్రీను కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# మాయవతి ప్రారంభించేసింది

**లక్నో :**

బహుజన సమాజ్ పార్టీ అధ్యక్షురాలు మాయావతి పార్టీ అభ్యర్థులు యుపీలోని అన్ని లోక సభ స్థానాల నుంచి పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. యుపిలో మొత్తం 80 స్థానాలు ఉన్నాయి. యూపీలో సమాజ్ వాది పార్టీ బలమైన పార్టీ. కాన్షీ రాం బతికున్నప్పుడు యూపీ రాజకీయాలను మలుపు తిప్పారు. అప్పటి వరకు కాంగ్రెస్ పార్టీ మాత్రమే అధికారంలో ఉండే రాజకీయాలు కాన్షీ రాం దెబ్బకు పలాయనం చిత్తగించాయి. ప్రస్తుతం ఆమె వారసురాలు కుమారి మాయావతి ఇక్కడ చక్రం తిప్పుతున్నారు. వోట్ హమారా రాజ్ తుమారా నహీ చలేగా అనేది మాయావతి ప్రస్తుతం ఇచ్చిన స్లోగన్. అంటే రాజ్యం మాది. అధికారం మీది అనేది నడవదు అని ఆమె పిలుపునిస్తున్నారు. ఇటీవలె జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అక్రమాలకు పాల్పడిందని ఈ ఎన్నికల్లో ప్రజలు బిఎస్పీకి వోటు వేస్తారని మాయావేస్తారని మాయావతి ధీమా వ్యక్తం చేస్తున్నారు. లోకసభ ఎన్నికల్లో బిఎస్పీ యుపీలో బిఎస్పీ మొత్తం 80 స్థానాలకు గాను 10 స్థానాలను కైవసం చేసుకుని రెండో స్థానంలో నిలిచింది. బిజెపి 62 స్థానాలను కైవసం చేసుకుంని మొదటి స్థానంలో నిలిచింది. సమాజ్ వాది పార్టీ 5 స్థానాలు కైవసం చేసుకుని మూడో స్థానంలో ఉంది. కాంగ్రెస్ ఒక్క స్థానం చేజిక్కించుకోగా మిగతా స్థానాలను ఇతర పార్టీలు కైవసం చేసుకున్నాయి.

# జర్నలిస్టుల ధర్నాకు షర్మిల మద్దతు

**హైదరాబాద్**




ఇందిరాపార్క్ వద్ద జర్నలిస్టులు చేస్తున్న మహా ధర్నాలో వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్ఇ వైఎస్ షర్మిల పాల్గోని మద్దతు తెలిపారు. షర్మిల మాట్లాడుతూ పోలీసుల చేత నా మీద ఒక కేసు పెట్టించారు. టీఎస్పిఎస్సీ పేపర్ లీకుల విషయంలో మేము కేసీఆర్ ను తప్పు పడితే కేసు పెట్టారు. టీఎస్పిఎస్సీ లో ఐటి శాఖ ను విమర్శ చేశామని కేసు పెట్టారు. మాకు కేసులు కొత్తేం కాదు. నన్ను ఒక రోజు జైల్లో కూడా పెట్టారు. కేసీఅర్ ఒక నియంత. .దేనికి భయపడం. జర్నలిజం కి నా సలాం. జర్నలిస్టులకు సలామ్. ప్రజలకు,ప్రతిపక్షాలకు గొంతు మీరు. జర్నలిస్ట్ అనే వాళ్లు లేకుంటే సమస్యలు బయటకు రావు. 9 ఎండ్ల బంగారు తెలంగాణలో జర్నలిస్టులు ఆందోళన చేయడం బాధాకరం. జర్నలిస్టులు సన్మానం చేయమని అడగలేదు. కేవలం మీకు రావాల్సిన హక్కుల కోసం మాత్రమే పోరాటం చేస్తున్నారని అన్నారు.

కేసీఅర్ జర్నలిస్టులను విస్మరించడం అన్యాయం. వైఎస్సార్ హయాంలో జర్నలిస్టులకు ఎంతో న్యాయం జరిగింది. వైఎస్సార్ హయంలోనే 70 ఎకరాలు జవహర్ లాల్ హౌజింగ్ సొసైటీకి కేటాయించారు. అది కాస్త కేసుల్లో ఇరుక్కుంది. వైఎస్సార్ మరణం తర్వాత ..అప్పుడున్న కాంగ్రెస్ కానీ..ఇప్పుడు కేసీఅర్ కానీ పట్టించుకోలేదు. వైఎస్సార్ హయాంలో జిల్లాల్లో కలెక్టర్ల చేత ఎంతో మందికి ప్రభుత్వ స్థలాలు ఇప్పించారు. విద్య వైద్యంలో పెద్ద పీట వైఎస్సార్ వేశారు. సీఎంఆర్ఎఫ్ నుంచి ఎంతో మంది జర్నలిస్టులకు ఆదుకున్నారు. వైఎస్సార్ ఎంతో చేస్తే కేసీఅర్ మాత్రం జర్నలిస్టులను మోసం చేశారు. సొసైటీలో భూముల కేసు సుప్రీం కోర్టులో గెలిచినా ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి చిత్త శుద్ది లేదు. అందరికీ వరాలు ఇచ్చినట్లే.జర్నలిస్ట్ లను కేసీఅర్ మోసం చేశాడు. పైన పటారం..లోన లోటారం అని కేసీఅర్ చెప్పాడు. సైనికుల మాదిరిగా జర్నలిస్ట్ లను కేసీఅర్ పోల్చారు. ఇన్ని మాటలు చెప్పి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. వరంగల్ వెళ్లి అక్కడ కాలనీ కడుతం అని చెప్పారు. హైదరాబాద్ జర్నలిస్టులు అసూయ పడేలా కాలనీ అన్నారు. క్లబ్ హౌజ్ లు అన్నాడు.. సినిమా హాల్స్ అన్నాడు..మార్కెట్ లు అన్నాడు. ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. జర్నలిస్టులకు భూములు ఇవ్వడానికి కుదరదు కానీ అమ్ముకోడానికి మాత్రం భూములు ఉంటాయి. జర్నలిస్టులకు భూములు ఇస్తే కమీషన్లు రావు అని అందుకే ఇవ్వడం లేదు. కేసీఅర్ పాలన లో అసలు జర్నలిస్ట్ లకు కనీస మర్యాద కూడా లేదు. పాదయాత్రలో జర్నలిస్టుల కష్టాలను చూశాం. స్వేచ్ఛగా వార్తలు రాసే పరిస్థితి లేదని బాధ పడని జర్నలిస్ట్ లేడు. పాదయాత్ర లో నేను ఎమ్మెల్యే ల అవినీతి గురించి చెప్పిన ప్రతి నిజం నాకు జర్నలిస్టులు చెప్పినవే నని అన్నారు.

# ఏ పార్టీలో చేరేది క్లారిటీతోనే ఉన్నా..

**జూన్‌లో నిర్ణయం ప్రకటిస్తా.. జూపల్లి**

**హైదరాబాద్ :**

బీఆర్ఎస్‌ను వీడిన తర్వాత మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు ఏ పార్టీలో చేరాలనే దానిపై ఇంతవరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. మొదట బీజేపీలో చేరబోతున్నారని వార్తలు వచ్చినప్పటికీ జూపల్లి మాత్రం ఎలాంటి క్లారిటీ ఇవ్వలేదు. అలాగే సొంత పార్టీ పెట్టబోతున్నట్లు కూడా ప్రచారం జరిగింది. తాజాగా వీటన్నింటిపై మాజీ మంత్రి స్పష్టతనిచ్చారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆయన... "ఏ పార్టీలో చేరేది క్లారిటీతోనే ఉన్నా.. జూన్‌లో నిర్ణయం ప్రకటిస్తాను" అని తేల్చి చెప్పారు. అలాగే తమ వెంట రావడానికి చాలామంది సిద్ధంగా ఉన్నట్లు జూపల్లి కృష్ణారావు ప్రకటించారు.



**కేసీఆర్‌పై ఫైర్...**

జూపల్లి ఇంకా మాట్లాడుతూ.. కర్ణాటక ఫలితాలను చూసి సీఎం కేసీఆర్ భయపడ్డారని... అందుకే వెంటనే పార్టీ మీటింగ్ పెట్టారని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కూడా అవే ఫలితాలు వస్తాయన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని పాలించే అర్హత కోల్పోయారని.. ఆయనను ప్రజలు మళ్లీ గెలిపించకూడదని అన్నారు. సీఎం తప్పుడు వాగ్దానాలతో ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు. అబద్ధాలు, దిగజారుడు మాటలు చెప్పాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. కేసీఆర్‌కు క్రెడిబిలిటీ లేదన్నారు. అంబేడ్కర్ ప్రతిపక్షాలను లేకుండా చేయాలని చెప్పారా అంటూ నిలదీశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ఎందుకు కొన్నారని... ఇదేనా మీ నీతి అని అడిగారు. అంబేద్కర్‌కు కేసీఆర్ ఎన్ని సార్లు పూలమాల వేశారని ప్రశ్నించారు. దళిత బంధుకు ఇప్పుడు చేస్తున్న కేటాయింపులతో దళితులందరికీ ఇవ్వాలంటే 168 ఏళ్లు పడుతుందని వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో పాలన యంత్రాంగం కుప్పకూలిందన్నారు. ఎవరికి దొరికింది.. వారు దోచుకుంటున్నారని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శలు గుప్పించారు.

# దుమ్మురేపుతున్న లగ్జరీ కార్ల అమ్మకం

**ముంబై :**



భారతదేశంలో వాహనాలను కొనుగోలు చేసే కస్టమర్లు లగ్జరీ కార్లను కొనుగోలు చేయడానికి చాలా ఆసక్తిని చూపుతున్నారు. ఇది మాత్రమే కాకుండా దీని కోసం వారు సగటు ధర కంటే ఎక్కువ మొత్తాన్ని చెల్లించడానికి కూడా సిద్ధంగా ఉన్నారు.గ్లోబల్ మార్కెట్ రీసెర్చ్ సంస్థ జాటో డైనమిక్స్ ప్రకారం, భారతదేశంలో లగ్జరీ వాహనాల ధర ఐదేళ్లలో గరిష్ట స్థాయికి చేరుకుంది. రూపాయి విలువ పతనంతో పాటు సరుకు రవాణా, ఇన్‌పుట్ ఖర్చులు పెరగడమే ఇందుకు కారణం. లగ్జరీ వాహనాల వార్షిక సగటు 38 శాతం పెరిగింది. 2018లో ఇది రూ. 58 లక్షలు కాగా, 2023లో మొదటి నాలుగు నెలల్లోనే రూ. 80 లక్షలుగా నమోదైంది. లగ్జరీ కార్లను కొనుగోలు చేసే చాలా మంది కస్టమర్‌లు టాప్ ఎండ్ వేరియంట్‌లను కొనుగోలు చేసేందుకు ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. ఏడాది మొదటి నాలుగు నెలల్లో సగటు రిటైల్ ధరలో తగ్గుదలని చూసిన మొదటి కంపెనీగా ఆడి ఇండియా నిలిచింది. గత ఏడాది ఇదే కాలంలో ఆడీ సగటు రిటైల్ ధర రూ. 65 లక్షలు కాగా, ఈ ఏడాది కొంత లోటుతో రూ.63 లక్షలుగా ఉంది. భారతీయ ఆటో మార్కెట్‌లోని ప్యాసింజర్ వాహనాల విభాగంలో సెడాన్‌లు, ఖరీదైన ఎస్‌యూవీలు ప్రస్తుతం ఎంట్రీ లెవల్ వాహనాల కంటే మెరుగైన ఫలితాలను ఇస్తున్నాయి.ల్యాండ్ రోవర్ వాహనాలు అన్ని ఆటోమొబైల్ కంపెనీలలో అత్యుత్తమ వార్షిక సగటును కలిగి ఉన్నాయి. అంటే ఏడాది మొదటి నాలుగు నెలల్లోనే రూ. 1.36 కోట్ల సగటును ల్యాండ్ రోవర్ సాధించింది. కాగా 2018లో ఇది రూ. 85.69 లక్షలుగా. తక్కువ వాహన విక్రయాలు ఉన్నప్పటికీ కంపెనీ సగటు రిటైల్ ధరలో మాత్రం పెరుగుదల నమోదు చేసింది. 2021లో కంపెనీ 1,954 యూనిట్లను విక్రయించగా... 2022లో 1,523 యూనిట్లు మాత్రమే అమ్ముడయ్యాయి. టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ ఇటీవల నిర్వహించిన ఆటోమేకర్స్ 2023 వార్షిక సమావేశంలో భవిష్యత్తులో రానున్న రెండు కొత్త ఎలక్ట్రిక్ వాహనాల గురించి సమాచారం ఇచ్చారు. టెస్లా కొత్త డిజైన్ కారుపై పనిచేస్తోందని పేర్కొన్నారు. ఈ రెండు వాహనాలు సాంకేతికత పరంగా ప్రస్తుతం ఉన్న వాహనాల కంటే మెరుగ్గా ఉంటాయి. ఎలాన్ మస్క్ ఈ వాహనాల గురించి సమాచారం ఇస్తున్న సమయంలోనే అతని వెనుక స్క్రీన్‌పై ఒక వాహనం టీజర్ ప్రాజెక్ట్ చేశారు. ఇది హ్యాచ్‌బ్యాక్ అని భావిస్తున్నారు. దీని గురించి ఎలాన్ మస్క్ కొంతకాలం క్రితమే ప్రకటించారు.ఎలాన్ మస్క్ కొత్త ఎలక్ట్రిక్ కారుకు సంబంధించి బిల్డింగ్ అనే పదాన్ని ఉపయోగించారు. దీని కారణంగా ఎలాన్ మస్క్ కంపెనీ ప్రస్తుతం ప్రొడక్షన్ వెర్షన్‌ను సిద్ధం చేయడం ద్వారా ప్రోటోటైప్‌ను సిద్ధం చేస్తుందని భావిస్తున్నారు.మార్చిలో ఇన్వెస్టర్ డే సందర్భంగా కంపెనీ లైనప్‌లోని అన్ని వాహనాలతో పాటు రెండు కొత్త మోడళ్ల ఫోటోలను విడుదల చేయడం ద్వారా టెస్లా ఈ విషయాన్ని వెల్లడించింది. ఇందులో ఒక వాహనం డిజైన్ వ్యాన్ ఆకారంలో ఉంటుంది. మరొకటి సెడాన్ లేదా హ్యాచ్‌బ్యాక్ వంటిది. ఈ రెండు వాహనాలు చాలా పొదుపుగా ఉంటాయని భావిస్తున్నారు. తద్వారా కంపెనీ గరిష్ట యూనిట్లను విక్రయించగలదు. ఎలాన్ మస్క్ తెలుపుతున్న దాని ప్రకారం ఈ రెండు వాహనాలు ప్రతి సంవత్సరం ఐదు మిలియన్ యూనిట్లు తయారయ్యే అవకాశం ఉంది.

# మురికి నీళ్లతో బీజేపీ కార్పోరేటర్ నిరసన

**సరూర్ నగర్**

వారం రోజులలో యూజీడీ పైప్ లైన్ వ పని ప్రారంభించకుంటే ఈ డ్రైనేజీ నీళ్లను మంత్రి సభితమ్మ గారి ఇంట్లో పోస్తానని సరూర్ నగర్ బీజేపీ కార్పోరేటర్ శ్రీవాణి అన్నారు.
మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ డివిషన్లో హుడా కాంప్లెక్స్ లోని సౌమ్య అపార్ట్మెంట్స్ ఎదురుంగా మురుగు నీళ్ల చెరువు లాగా నిలుస్తుంది. పైప్ లైన్ పనులకై గత రెండు సంవత్సరాలుగా అధికారులకు ఎన్ని వినతి పత్రాలు ఇచ్చినా కూడా పనులు ప్రారంభించలేదని అన్నారు. గత ఆరు నెలల క్రితం మంత్రి సబితా ఇంద్రా రెడ్డి అధికారులతో సహా పర్యటించి వారం రోజులలో పని ప్రారంభిస్తాం అని అక్కడ ప్రజలకు హామీ ఇచ్చారు, కానీ ఆ సమస్య అలాగే ఉంది. ఆ మురికి నీళ్లలో నుంచే గుడికెళ్ళాలి ,బడికెల్లాలి, ఆఫీస్ కి వెళ్ళాలి అని ప్రజలు బాధపడుతున్నారు ఆ బాధ మంత్రి సబితా ఇంద్రారెడ్డి గారికి కూడా తెలియాలి కాబట్టి ఈ నీళ్లను మంత్రి సబితా ఇంద్రా రెడ్డి ఇంట్లో పోస్తానని హెచ్చరించారు. మంత్రి సబితా పార్టీ మారితే కేసీఆర్ ఎన్ని నిధులు అంటే అన్ని ఇస్తానని హామీ ఇచ్చారని తానే చెప్పారు. ఇప్పటికైనా మేలుకొని ప్రజల కోసం పనిచేయాలని డిమాండ్ చేస్తు తాను చెప్పే మాటలు నిజమని నిరూపించుకోవాలని శ్రీవాణి డిమాండ్ చేసారు.

# సౌండ్ పొల్యూషన్ సైలెన్సర్ వాడితే కఠిన చర్యలు

**కరీంనగర్**

పొల్యూషన్‌కు కారణమయ్యే సైలెన్సర్లను వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ ?సీపీ ఎల్.సుబ్బరాయుడు హెచ్చరించారు. శుక్రవారం కమిషనరేట్??ఆవరణలో సౌండ్?ఎక్కువ వచ్చే సైలెన్సర్లు బిగించుకున్న వాహనదారులు, మెకానిక్‌లు, డ్రంకెన్?డ్రైవ్‌లో పట్టుబడినవారికి కౌన్సెలింగ్?నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఎక్కువ సౌండ్?వచ్చే సైలెన్సర్లను వాహనాలకు బిగించే మెకానిక్‌లపై కేసులు పెడతామని హెచ్చరించారు. అనంతరం ఎక్కువ సౌండ్?వచ్చే సైలెన్సర్లను రోడ్డు రోలర్‌తో తొక్కించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు ఎస్.శ్రీనివాసు, ఎం.భీంరావు, ఏసీపీలు బి.విజయ్ కుమార్, సి.ప్రతాప్ తదితరులు పాల్గొన్నారుమహిళల రక్షణలో షీటీంలు కీలకం మహిళలు, విద్యార్థినుల రక్షణలో షీటీంలు కీలకపాత్ర పోషిస్తున్నాయని కరీంనగర్ సీపీ ఎల్.సుబ్బరాయుడు తెలిపారు. షీటీంలో పనిచేస్తున్న వివిధ స్థాయిలకు చెందిన పోలీసులకు సీపీ నగదు రివార్డులను అందజేసి సత్కరించారు.

# క్వారీ చెరువులో విద్యార్థులు గల్లంతు

**పెందుర్తి**
పెందుర్తి నరవ ఇంజనీరింగ్ కాలేజీ వెనుక గుంతల చెరువులోకి దిగి ఇద్దరు విద్యార్థులు గల్లంతు అయ్యారు. మళ్ళ రాజేష్,(17) బండారు నిఖిల్, (17) విశాఖ పాలిటెక్నిక్ కాలేజీ విద్యార్థులుగా గుర్తించారు. పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. రాజేష్ నిఖిల్ కాలేజీ అయిపోయిన అనంతరం స్నానానికి వచ్చే ప్రమాదవశాత్తు రాజేష్ నీటిలో మునిగిపోతుండగా అది గమనించిన నిఖిల్ తోటి మిత్రులకు ఫోన్ చేసి రాజేష్ మునిగిపోతున్నాడని చెప్పడంతో వెంటనే మిగతా విద్యార్థులు సంఘటనా స్థలానికి వచ్చే సమయానికి రాజేష్ తో పాటు నిఖిల్ కూడా కనిపించకుండా పోవడంతో రాజేష్ ని కాపాడే ప్రయత్నంలో నిఖిల్ కూడా నీటి మునిగి ఉంటాడని సంఘటనా స్థలంలో ఉన్న దుస్తులు కాలేజీ బ్యాగ్ ఆధారంగా గుర్తించారు..
విషయం తెలుసుకున్న కాలేజీ యజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలము చేరుకున్న పోలీసులు గజ ఎతకాలని తెప్పించి గాలింపు చర్యలు చేపట్టారు..

## సంస్కృతి, సాంప్రదాయాలు పెంపొందించేది చిరుతల రామాయణం

**లొంక కేసారం సర్పంచ్ ఎండి. మంజూర్**

**కమాన్ పూర్**



సంస్కృతి, సాంప్రదాయాలు పెంపొందించేది చిరుతల రామాయణం అని లొంక కేసారం సర్పంచ్ ఎండి.మంజూర్ అన్నారు.రామగిరి మండలం పన్నూరు గ్రామంలో గత మూడు రోజుల నుండి చిరుతల రామాయణం నాటక ప్రదర్శన ముగించుకుని గురువారం చివరి రోజు శ్రీ సీతారాముల పట్టాభిషేకం మహోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసినటువంటి లొంక కేసారం సర్పంచ్ ఎండి.మంజూరు కి చిరుతల రామాయణానికి విరాళం అందించిన సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి భక్త కళా మండలి ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించడం జరిగింది. అనంతరం ఎండి.మంజూరు మాట్లాడుతూ చిరుతల రామాయణం మానవ సంబంధాలను గుర్తు చేస్తాయని మూడు రోజుల చిరుతల రామాయణంలో నేటితరం ప్రజానీకానికి ఎంతో విలువలతో కూడిన నీతి అర్థమవుతుందన్నారు. రామాయణం ఒక చరిత్ర దాని గురించి తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉందని గుర్తు చేశారు. మూడు రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమంలోని పాత్రలు,వారి కళా నైపుణ్యం,వేషధారణ ఆకట్టుకున్నాయన్నారు. ఈ చిరుతల రామాయణంలో రాముని పాత్ర ఉడుత ముకుందం, సీత పాత్ర సమ్మయ్య, లక్ష్మణుని పాత్ర గాజుల భూమయ్య, ఆంజనేయుని పాత్ర కనవేన రవి, రావణబ్రహ్మగా కృష్ణ స్వామి అద్భుతమైన ప్రదర్శన కనబరిచారన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# చంద్రబాబు గో బ్యాక్

**అనకాపల్లి**

పేదవాళ్లకు ఇచ్చే ఇంటి స్థలాలను సమాధులతో పోల్చడానికి చంద్రబాబుకు నోరు ఎలా వచ్చిందని వైసీపీ పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు అన్నారు. అనకాపల్లి నాలుగు రోడ్ల జంక్షన్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివైయస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఇళ్ళు లేని పేద వారికి,దేశంలో ఎక్కడా లేని విధంగా పెద్ద ఎత్తున ఇళ్ల పట్టాలు ఇవ్వడంతో పాటు, ఇళ్ళు నిర్మించే కార్యక్రమంలో భాగంగా అమరావతిలో 50వేల మందికి ఇళ్ళ పట్టాలు ఇవ్వడానికి నిర్ణయించడంపై పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలను కించపరిచేలా మీకు ఇచ్చే సెంటు భూమి శవం పూడ్చడానికి సరిపోతుందంటూ టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలకు నిరసనగా భారీ ఎత్తున నిరసన కార్యక్రమము అనకాపల్లి మండలము నందలి అందరు గృహ నిర్మాణ లబ్దిదారులతో నిర్వహించారు . చంద్రబాబు గో బ్యాక్ అంటూ వైసీపీ శ్రేణులు నినాదాలు చేపట్టారు. రాష్ట్రంలో ఉన్న బలహీన వర్గాలు ఎప్పుడు బానిస లుగా మాత్రమే ఉండాలనే దురుద్దేశం కలిగిన చంద్రబాబు పేదవారికి ఎట్టి పరిస్థితుల్లో నివాసానికి ఇల్లు ఉండరాదని కంకణం కట్టుకొని తన పెత్తందారులతో కేసులు వేయించి కోర్టులకి ఎక్కి మోకాలు అడ్డుపెట్టించారని అన్నారు.

# వివాదంగా వృద్ధ దంపతుల ఆత్మహత్య

మదనపల్లె
అన్నమయ్య జిల్లాలో విషాదం నెలకొంది. ఆస్తి తగాదాకు సంబంధించి వృద్ధ దంపతులను పోలీస్ స్టేషన్కు రావాల్సిందిగా ఆదేశించడంతో అవమానంగా భావించిన ఆ దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు ఈ సంఘటన స్థానికంగా కలవరం రేపుతోంది. ఆత్మహత్య చేసుకున్న దంపతులది స్వగ్రామం తంబళ్లపల్లి మండలంలోని మొరుసుపల్లి బురుజుగా తెలుస్తోంది. గుట్టపాలెం నరసింహులు నాయుడు, అతని భార్య జి.వెంకటసుబ్బమ్మ గా మదనపల్లి టూ టౌన్ పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం వీళ్ళు మదనపల్లి పట్టణం అనుపగుట్టలో ఉంటున్నారు. చనిపోయిన నరసింహులు తమ్ముడు అప్పళ్ల తంబళ్లపల్లి పోలీస్ స్టేషన్లో ఆస్తి రాసి ఇవ్వలేదని కంప్లైంట్ ఇవ్వడంతో తంబళ్లపల్లి పోలీసులు ఫోన్ చేసి పోలీస్ స్టేషన్ రావాలని దంపతులను పిలవడంతో మనస్థాపం చెంది దంపతులు ఇద్దరు విషం తాగి మదనపల్లిలో ఆత్మహత్య చేసుకుని మృతి చెందారని మృతుని బంధువులు కుటుంబ సభ్యులు తెలిపారు

## ధాన్యం కొనుగోళ్ళ నిలిపివేతపై రోడ్డెక్కిన మంథని రైతన్నలు

**ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేపట్టాలని**

**రాస్తారోకో**

**తరుగు పేరిట పది కిలోలు కోతవిధి**

**స్తున్నారని ఆగ్రహం**

**మంథని**



మంథని వ్యవసాయ మార్కెట్లో ఏర్పాటు చేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధాన్యం కొనుగోలు కేంద్రంలో ధాన్యం కొనుగోలు నిలిచిపోవడంతో మంథని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ముందు గల ప్రధాన రహదారిపై రైతులు రాస్తారోకో నిర్వహించారు. మంథని- పెద్దపెల్లి రహదారిపై రైతన్నలు రాస్తారోకో నిర్వహించడంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ దాన్యం మార్కెట్ యార్డుకు తెచ్చి నెల రోజులు గడుస్తున్న కాంట వేయడం లేదని మండిపడ్డారు. కాంట వేసిన ధాన్యం క్వింటాలకు 10 కిలోల చొప్పున తరుగుతీస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం నాణ్యత లేదని నల్లబడిందని రకరకాల కారణాలు చెప్పి రైతులను వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఆరుగాలం శ్రమించి పండించిన పంట ఇప్పటికే రెండుసార్లు అకాల వర్షాల వల్ల దెబ్బతిని నష్టపోయామని చేతికి వచ్చిన పంటను అధికారులు కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి వెంటనే కాంటా కొనసాగించాలని తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు. విషయం తెలిసిన మంథని తహసిల్దార్ బండి ప్రకాష్, ఆర్ఐ రాజిరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు సర్దిచెప్పి ధాన్యం కొనుగోలు జరుపుతామని, కాంటా సజావుగా సాగుతుందని తరుగు లేకుండా చూస్తామని హామీ ఇవ్వడంతో రైతులు రాస్తారోకో విరమించారు. ఇలాంటి అవంచనీయ సంఘటన జరగకుండా మంథని ఎస్సై వెంకటేశ్వర్లు చర్యలు చేపట్టారు. రైతులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ రాస్తారోకో లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంథని పరిసర గ్రామాల రైతులు ప్రజలు పాల్గొన్నారు.

## సంపు క్లిన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు ముగ్గురు మృతి

**చిత్తూరు**

చౌడేపల్లె మండలం పెద్ద కొండామారి గ్రామంలోని నాగభూషణం ఇంటి సంపు క్లిన్ చేసూండగా ఇద్దరు వ్యక్తులు అక్కడికి అక్కడే మృతి చెందారు. మరొకరు హాస్పటల్ లో చికిత్స చేస్తుండగా మృతి చెందారు.
ఏడాది క్రితం నిర్మించిన నీటి తొట్టిని శుభ్రం చేసేందుకు వెళ్లి ఆ నీటిలో ఉన్న విష వాయువుల కారణంగా ముగ్గురు మృతి చెందగా ఒక ఒకరు ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న సంఘటన చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలోని చౌడేపల్లి మండలం పెద్ద కొండా మర్రి గ్రామంలో జరిగింది. విషయం తెలిసిన వెంటనే రాష్ట్ర మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మృతుల కుటుంబాలను ఫోన్లో పరామర్శించి సంతాపం తెలిపారు. పెద్ద కొండా మరి గ్రామంలో వచ్చేవారం గంగ జాతర జరగనుంది. వారు ముగ్గురు మరణంతో ఆ మూడు కుటుంబాలు వీధిన పడ్డాయి.మృతులకు భార్య చిన్నపిల్లలు ఉన్నారు. విషయం తెలిసిన వెంటనే సిఐ మధుసూదన్ రెడ్డి ఎస్సై రవికుమార్లు సంఘటనా స్థలానికి చేరుకొని సహాయ కార్యక్రమాలు చేపట్టారు ఈ సంఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుము కున్నాయి.

# క్రీడాకారుడు సాయి సృజన్ కు అండగా బీజేపీ నేత డా.శైలేందర్ రెడ్డి

**జగిత్యాల**
:జిల్లా లోని రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన మిట్టపల్లి సత్యం గాయత్రిల కుమారుడు క్రీడాకారుడు సాయి సృజన్ కు బీజేపీ నేత,ప్రముఖ దంత వైద్యుడుడాక్టర్.శైలేందర్ రెడ్డి నేనున్నానంటూ అండగా నిలిచారు... జగిత్యాల లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ పాఠశాలలో సృజన్‌రెండవ తరగతి చదువుతూ కోచ్ రామాంజనేయులు సమక్షంలో కిక్ బాక్సింగ్ లో శిక్షణ పొందుతున్నాడు.. గతంలో రాష్ట్రస్థాయి కిక్ బాక్సింగ్ పోటీలో సృజన్‌గోల్డ్ మెడల్ సాధించాడు..అలాగే జార్ఖండ్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.. ఈ సమాచారాన్ని తెలుసుకున్న జగిత్యాల బీజేపీ నాయకులు డాక్టర్ శైలేందర్ రెడ్డి విద్యార్థిని అభినందించి జార్ఖండ్ రాష్ట్రానికి వెళ్లి వచ్చే రవాణా ఖర్చులు అందించారు.. ఆటలు ఆడడం తో శారీరకంగా దృఢంగా ఉంటారని మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని శైలెందర్ రెడ్డి పేర్కొన్నారు..ఈ సందర్భంగా సాయి సృజన్ ను పలువురు అభినందించారు.. ఈ కార్యక్రమంలో కోచ్ రామాంజనేయులు, ఇతర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగ యువతకు జగదీష్ అన్న వరం

**పోటీ పరీక్షలకుసిద్ధమౌతున్న యువతకు**

**మధ్యాహ్నభోజనం**

**సాయంత్రం పూట స్నాక్స్**

**ప్రారంభించిన మంత్రి జగదీష్ రెడ్డి**

**సూర్యాపేట**

సూర్యాపేట గ్రంధాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమౌతున్న నిరోద్యోగ యువతకు రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి సొంత ఖర్చులతో మధ్యాహ్నభోజన వరాన్ని ప్రసాదించారు. కేవలం మధ్యాహ్న భోజనంతో మాత్రమే సరిపెట్టకుండా ఉండేందుకు గాను సాయంత్రం పూట చక్కటి స్నాక్స్ అందిస్తున్నారు. రెండు రోజుల క్రితం జిల్లా కేంద్రంలోని గ్రంధాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన మంత్రి జగదీష్ రెడ్డి పోటీ పరీక్షలకు సన్నద్ధమౌతున్న వందలాది మంది నిరుద్యోగ విద్యార్థి, యువకులు కలిసిన విషయం విదితమే.పోటీ పరీక్షల్లో నెగ్గెందుకు పుస్తకాలతో కుస్తీ పడుతున్న విషయాన్ని మంత్రి జగదీష్ రెడ్డి గమనించారు.వారితో మాట మంతి కలిపిన మంత్రి వారి సాధక బాధకాలను గుర్తించారు.బోజన విరామం, స్నాక్స్ విరామం అంటూ వారిలో పఠనాదృష్టి మరలి ఏకాగ్రత కు భంగం వాటిల్లకుండా కుండా ఉండేందుకు వీలుగా ఇక్కడే మధ్యాహ్న భోజనం, సాయంత్రం స్నాక్స్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. చెప్పిన రీతిలోనే శుక్రవారం ఉదయం మధ్యాహ్నభోజనం కార్యక్రమాన్ని ప్రారంభించారు. సొంత ఖర్చులతో మధ్యాహ్నభోజనం సాయంత్రం స్నాక్స్ అందిస్తున్న మంత్రి జగదీష్ రెడ్డి ఉదారతకు కృతజ్ఞతగా నిరుద్యోగ విద్యార్థి,యువతకు జగదీష్ అన్న అందిస్తున్న వరంగా అభివర్ణిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట మున్సిపల్ చైర్మన్ పెరుమండ్లా అన్నపూర్ణమ్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ పుట్టా కిశోర్ రాష్ట్ర బి అర్ యస్ నాయకులు వై వి తదితరులు పాల్గొన్నారు.

# టిఏవైఎస్ మండల అధ్యక్షులుగా శేఖర్

**జగిత్యాల**
తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం సారంగపూర్ మండల అధ్యక్షులుగా మ్యాకల శేఖర్ ను నియమిస్తూ టిఏవైఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పేట భాస్కర్ ఉత్తర్వులు జారీచేశారు. శుక్రవారం టిఏవైఎస్ జిల్లా అధ్యక్షులు కొంగర పవన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో టిఏవైఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పేట భాస్కర్ మాట్లాడుతూ పూలే అంబేద్కర్ భావజాల వ్యాప్తికి దళిత బహుజన ప్రజా సంఘాల హక్కులకై నిరంతరం ఉద్యమించాలని నూతన మండల అద్యక్షులు శేఖర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు బోనగిరి మల్లారెడ్డి, టిఏవైఎస్ జగిత్యాల నియోజకవర్గ అధ్యక్షులు కొడిపెల్లి సురేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జెల రాజు, ఉపాద్యక్షులు ఎస్.రాజ్యయ్య మల్లాపూర్, మేడిపల్లి అధ్యక్షులు పెద్దిరెడ్డి లక్ష్మణ్, కుందారాపు బాలరాజు లు శేఖర్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## వివి రావుపేట ఐకెపి సెంటర్ సందర్శించిన కాంగ్రెస్ నేత

**కోరుట్ల**



జిల్లా లోని మల్లాపూర్ మండలం వివి రావుపేట గ్రామంలోని ఐకేపీ సెంటర్ ను కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు సందర్శించారు.. ఈ సందర్బంగా రైతులతో మాట్లాడి తలెత్తుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు... ఆనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ రైతులు ఎంతో శ్రమించి కష్టపడి పండించిన పంటను ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని అమ్మడానికి తీసుకువస్తే కళ్ళల్లో కూడా అరీగోస పడుతున్న రైతుల ఇబ్బందులను చూసి తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేయడం జరిగిందన్నారు... కొనుగోళ్ళలో జాప్యం, తాలు తప్ప,అధిక తూకం,కటింగ్ ఇంకా ఎన్నో రకాలుగా కొర్రీలు లేకుండా రైతులను ఇబ్బందులు పెట్టకుండా కొనుగోళ్లు కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ తరపున రైతుల పక్షాన జువ్వాడి కృష్ణా రావు డిమాండ్ చేశారు..కొనుగోలు చేసిన ధాన్యం తరలింపులో ఆలస్యం అవుతుందని తెలపడంతో సంబంధిత అధికారులతో మాట్లాడి లారీలు తొందరగా పంపాలని కోరారు.. అనంతరం ఇటీవల అనారోగ్యంతో మరణించిన కాసర్ల రమేష్, ఏక్సిడెంట్ లో మరణించిన కాంగ్రెస్ నాయకులు కలాలి నర్సయ్య, బదానపల్లి గంగారాజం కుటుంబ సభ్యులను జువ్వాడి కృష్ణారావు పరామర్శించి మనో దైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు పెరుమాండ్ల సత్య నారాయణ గౌడ్,కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి జలపతి రెడ్డి, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ జాయింట్ సెక్రటరి బాజోజి సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ మల్లాపూర్ మండలం అధ్యక్షులు పోతు శేఖర్, మక్కాల శ్రీహరి,అచ్చా శ్రీను, బియ్యం నారాయణ,భూక్యా గణేష్,గుగ్లవత్ మహేష్, తదితరులు పాల్గొన్నారు...

# యాదవులను కించపరిస్తే సహించేది లేదు

**అఖిల భారత యాదవ మహాసభ జిల్లా**

**ప్రధాన కార్యదర్శి గనవేని మల్లేష్ యాదవ్**

**జగిత్యాల**

యాదవులను కించపరిస్తే సహించేది లేదని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పై, యాదవ సమాజం పై అనుచితవాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి గనవేని మల్లేష్ యాదవ్ డిమాండ్ చేశారు.. శుక్రవారం మల్లాపూర్ మండల కేంద్రంలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ యాదవ కుల వృత్తులను కించపరిచే విధంగా రేవంత్ మాట్లాడడాన్ని తీవ్రంగా ఆయన ఖండించారు..రేవంత్ రెడ్డి యాదవ సమాజానికి క్షమాపణ చెప్పకపోతో రాష్ట్రంలో తిరగనివ్వమని హెచ్చరించారు..బేషరతుగా యాదవ లోకానికి క్షమాపణ కోరాలన్నారు..ఈ కార్యక్రమంలో మల్లాపూర్ మండల ఉపాధ్యక్షుడు బజారు మదన్ యాదవ్,మండల అధికార ప్రతినిధి అల్లె చంద్రయ్య యాదవ్,మల్లాపూర్ మండల నాయకులు తోట్ల శ్రీనివాస్ యాదవ్,ముక్కెర రాజ శేఖర్ యాదవ్,తోట్ల భూమారెడ్డి యాదవ్,వేల్పుల రాజు యాదవ్ ,సంఘ రవి యాదవ్,వేల్పుల రవి యాదవ్,తాలుక రాకేష్ యాదవ్,దండికే రాకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# భారీగా దొరికిన కర్నాటక టెట్రా ప్యాకెట్లు

**ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి**

**కౌతాళం**
అతిక్రమిస్తే ఎంతటి వారినైనా కఠిన చర్యలు తప్పవని ఎస్సై నరేంద్ర కుమార్ రెడ్డి సిఐ ఎరిషవలి పేర్కొన్నారు శుక్రవారం భారీగా కర్ణాటక మద్యం సరఫరా చేస్తున్న వారిని పట్టుకుని కేసు నమోదు చేశారు. సిఐ మాట్లాడుతూ జిల్లా అధికారులు ఉత్తర్వుల మేరకు, కౌతాలం ఎస్ ఐ నరేంద్ర కుమార్ రెడ్డి తన సిబ్బంది వీరేష్, నరేంద్ర,హుస్సేన్ బాష, విరభాస్కర్, మరియు రంగన్న ల సహాయంతో ఉదయం సుమారు 6.30 గంటలకు వల్లూర్ గ్రామము శివారున గల తుంగభద్ర నది ఒడ్డున కోసిగి గ్రామానికి చెందిన తోవి వినోద్ కుమార్, కుప్పుగల్ శీను, నడిగేరి రాజు కర్ణాటక రాష్ట్రంలోని మాన్విలోని వైన్ షాప్ ల నుండి కర్ణాటక మద్యాన్ని తక్కువ రేటుకు కొనుక్కోని నది

# వాలంటీర్లు నిజమైన సంక్షేమ సేవకులు

**తిరుపతి**

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తిరుపతి జిల్లా కేంద్రంలో వాలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించడం అందులో తాను పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, వాలంటీర్లు సేవలు వెలకట్టలేనివి అని, వాలంటీర్లు సంక్షేమ సేవకులని రాష్ట్ర పర్యాటక, యువజన సర్వీసుల శాఖ మంత్రి ఆర్ కే రోజా అన్నారు.

శుక్రవారం ఉదయం స్థానిక ఎస్వీ యూనివర్సిటీ శ్రీనివాస ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె వెంకటరమణ రెడ్డి, మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి రోజా మాట్లాడుతూ 15 ఆగష్టు 2019 వ తారీఖున ఆంధ్ర రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా గౌరవనీయులు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వాలంటీర్ల వ్యవస్థను ప్రారంభించారని తెలిపారు. జగనన్న ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని, వరుసగా మూడో ఏడాది నిర్వహిస్తున్న వాలంటీర్లకు వందనం సన్మాన కార్యక్రమ నిర్వహణ లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. వాలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్నారని, వారి సేవలు వెల కట్టలేనివని అన్నారు. వాలంటీర్లు అంటే జగనన్న సైనికులు అని, కరోనా సమయంలో కూడా ప్రజలకు ఎంతో విశేష సేవలు చేశారని తెలిపారు. ఇన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజల ముంగిటకు తీసుకెళ్తున్న వాలంటీర్లు నిజమైన సంక్షేమ సేవకులు అని చెప్పవచ్చు అని అన్నారు. ప్రతి నెల ఒకటో తేదీన సూర్యుడు కంటే ముందుగా అవ్వా తాతలకు, అర్హులైన ఇతరులకు వారి ఇళ్ళ ముంగిటకు వెళ్లి పెన్షన్ అందిస్తున్నారని అన్నారు. జగనన్నకు మంచి పేరు తెచ్చేలా మీరు పనిచేస్తున్నారని ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం తెచ్చిన ఘనత మన రాష్ట్ర ముఖ్యమంత్రిది అని, సమసమాజ స్థాపనకు కృషి చేస్తున్న నిజమైన నాయకుడు అన్నారు. వాలంటీర్ల సేవలకు గుర్తింపుగా సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర లుగా వారిని సత్కరించడం, నగదు ప్రోత్సాహకాలు అందించడం జరుగుతోందని అన్నారు. కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల ముంగిటకు తీసుకెళ్తున్న వాలంటీర్లకు నిజమైన వందనాలు అని తెలుపుతూ, ఇప్పుడు పురస్కారం పొందలేని వాలంటీర్లు పోటీ పడి ఉత్తమ సేవలు అందించి వచ్చే సంవత్సరం పురస్కారం అందుకునేలా కృషి చేయాలని తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఇంతటి మంచి వాలంటీర్ వ్యవస్థ గ్రామ వార్డు సచివాలయం పరిధిలో ఏర్పాటు ఎక్కడా లేనే లేదని, గ్రామంలో ప్రజల ముంగిటకు ప్రభుత్వ పథకాలు, సంక్షేమ ఫలాలు అందించటలో వాలంటీర్లు కృషి చేస్తున్నారని వారి సేవలకు వెలకట్టలేమని అన్నారు. ప్రజలకు సేవ చేసే అవకాశం కొద్ది మందికే లభిస్తుందని, వచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ప్రజాసేవలో ఆత్మసంతృప్తి కోసం పనిచేయాలని హితవు తెలిపారు. వాలంటీర్ వ్యవస్థ ఏర్పాటుతో ఎలాంటి కార్యక్రమానికి సంబంధించిన సమాచారం అయినా గ్రామ వార్డు స్థాయికి అదే రోజు చేరే అవకాశం ఉందని, అంతేకాకుండా దానికి స్పందన కూడా ఒకేరోజులో తెప్పించుకునే అవకాశం ఏర్పడిందని అన్నారు. గ్రామవాలంటీర్ సమాజం పట్ల సేవాభావం కలిగి, తనకు కేటాయించబడిన 50 కుటుంబాలకు ప్రభుత్వ కార్యక్రమాల పట్ల అవగాహన కల్పిస్తూ, సంక్షేమ పథకాల సమాచారాన్ని, వాటి ప్రయోజనాలను ప్రజల ఇంటి ముంగిట అందిస్తూ, వారి సమస్యలను ఎప్పటికప్పుడు గ్రామ సెక్రెటేరియట్ నందలి వివిధ శాఖల ప్రతినిధులకు చేరవేస్తూ, ఆయా సమస్యల పరిష్కారానికి అవసరమైన సేవలను సమర్ధవంతంగా అందించే స్వచ్ఛంద సేవకుడే "గ్రామ వాలంటీర్." అని తెలిపారు.

తిరుపతి మునిసిపల్ కమిషనర్ మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ రు.ద్వారా వాలంటీర్ల ఏర్పాటుతో గ్రామ, వార్డు ప్రాంతాలలో పరిపాలన మరింత సులువు అయిందని, వాలంటీర్ల సేవలు ఎంతో విలువైనవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముందుగా వాలంటీర్లు వారు చేస్తున్న సేవల అనుభవాలను పంచుకున్నారు.

జిల్లాలో సేవా మిత్రకు 10751 , సేవరత్నకు 215, సేవా వజ్ర కు 35 మొత్తం 11001 మంది వాలంటీర్లు వారు అందించిన ఉత్తమ సేవలకు గాను సత్కారాలు పొందనున్నారని, అందులో నేడు జిల్లా స్థాయిలో కొంత మందికి సేవ మిత్ర, రత్న , వజ్ర సన్మానాలు పురస్కారాలు అందచేస్తున్నామని, నియోజక వర్గ పరిధిలోని మండలాల్లో, వార్డు స్థాయిలలో పది రోజుల పాటు ఈ పురస్కార కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తిరుపతి డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ అడిషనల్ మున్సిపల్ కమిషనర్ సునీత, డి ఎల్ డి వో లు సుశీల దేవి, వాణి, ఆదిశేష రెడ్డి, కార్పొరేటర్లు, సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు

# బీసీ కులాలకు అండగా బీఆర్ఎస్

**హైదరాబాద్**

నిన్న కేబినెట్ లో కుల వృత్తుల వారికి కొత్త పథకం తెచ్చిన సీఎం కేసీఆర్ కు వెనకబడిన వర్గాల తరపున కృతజ్ఞతలు. లక్ష రూపాయల చొప్పున చేయూత నందించే ఈ పథకం పై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని బీఆర్ ఎస్ ఎమ్మెల్యేలు అన్నారు. శుక్రవారం నాడు ఎమ్మెల్యేలు కె. పి. వివేకానంద, కాలేరు వెంకటేష్ మీడియాతో మాట్లాడారు. . బీజేపీ బీసీ డిక్లరేషన్ పేరిట కొత్త నాటకానికి తెర లేపింది. బీజేపీ డిక్లరేషన్ చిత్తు కాగితం తో సమానం. బీజేపీ బీసీ ల పట్ల మొసలి కన్నీరు కారుస్తోంది. కేంద్రం లో బీజేపీ అధికారం లో ఉన్న పార్టీ... బీసీ లకు ఏం చేయలేకపోయింది. అక్కడ చేయని వారు తెలంగాణ లో చేస్తారా. .మోడీ ఓబీసీ వర్గాలకు చెందిన వ్యక్తి అని చెప్పు. .. బీసీ లకు ఏదైనా పథకం తెచ్చారా. కనీసం బీసీ లకు కేంద్రం లో మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయని మోడీ బీసీ లను ఎలా ఉద్ధరిస్తారు. బీసీ ల కోసం బీజేపీ ఎంపీ లు పార్లమెంటు లో మాట్లాడారా. కేవలం ఎన్నికలు ఉన్నాయనే బీసీ డిక్లరేషన్ డ్రామాలు. కేంద్ర ప్రభుత్వం బీసీ గణన ఎందుకు చేయటం లేదు. తెలంగాణ ప్రభుత్వం కేంద్రం కన్నా బీసీ ల సంక్షేమం కోసం ఎక్కువ నిధులను ఖర్చు చేస్తోంది. అన్నీ బీసీ కులాలకు అండగా నిలుస్తూ కేసీఆర్ అభినవ జ్యోతి రావ్ పూలే గా మారారు. తెలంగాణ లో బీసీ ల కోసం అమలవుతున్న పథకాలు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు కావడం లేదో బీజేపీ ఎంపీ లక్ష్మణ్ చెప్పాలి. బీసీ లకు తెలంగాణ లో ఉన్నన్నీ రెసిడెన్షియల్ స్కూల్ లు కాలేజీలు దేశంలో ఎక్కడైనా ఉన్నాయా. లక్ష్మణ్ రాజకీయాల కోసం కాకుండా వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలి. ప్రతి ఒక వర్గాన్ని కేసీఆర్ అక్కున చేర్చుకున్నారు. ప్రతి కులం వాళ్ళు కేసీఆర్ ను తమ పెద్ద గా భావిస్తున్నారు. బీజేపీ ఎన్ని ట్రిక్కులు వేసినా కేసీఆర్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయం. కేంద్రం లో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి బీసీ గణన ప్రారంభించి బీజేపీ నేతలు ఇక్కడ మాట్లాడాలని అన్నారు.

కర్నాటక లో బీజేపీ మత రాజకీయాలు చేసి విఫలమయ్యింది.. అందుకే కులాల కార్డు ను ప్రయోగించాలని చూస్తోంది. ఎన్ని రకాల డిక్లరేషన్ లు ప్రకటించినా బీజేపీ ని బీసీ లు నమ్మే పరిస్థితి లేదు. బీసీ లకు ఆత్మ గౌరవ భవనాలు నిర్మించి కేసీఆర్ మా ఆత్మ గౌరవాన్ని పెంచారు. .ఆత్మ గౌరవ భవనాల నిర్మాణం లో ఎలాంటి వివాదాలు లేవు. 111 జీ ఓ రద్దుతో 84 గ్రామాల ప్రజలు పండగ చేసుకుంటున్నారు. .న్యాయపరమైన వివాదాలు ఉంటే ప్రభుత్వం ఎదుర్కొంటుంది. కుల వృత్తులకు చేయూతనందించే పథకం పై బీజేపీ నేతలు రాజకీయంగా మాట్లాడుతున్నారు. కర్ణాటక లో కాంగ్రెస్ గెలవడం సిద్ధరామయ్య గొప్పతనం.. పార్టీ ది కాదు. ఇక్కడ సిద్ధ రామయ్యలు లేరు. గాంధీ భవన్ లో గాడ్సే లు ఉన్నారు. బీ ఆర్ ఎస్ విజయం ఖాయం. కాంగ్రెస్ లో ఎవరిని చేర్చుకుంటారో వాళ్ళ ఇష్టం. కేసీఆర్ ఎన్నికల కోసం రాజకీయాలు చేయరు.. భవిష్యత్ తరాల బాగు కోసం రాజకీయాలు చేస్తారని అన్నారు.

# దేశం మొత్తం ఒక మార్పు తేచ్చేందుకే బిఆర్ఎస్

## నాందేడ్ లో సీఎం కేసీఆర్

**నాందేడ్**

ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు నాందేడ్ పర్యటనకై శుక్రవారం ప్రగతి భవన్ నుంచి శు క్రవారం ఉదయం బయలుదేరి బేగంపేట విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుండి ప్రత్యేక విమానంలో నాందేడ్ బయలుదేరి వెళ్లారు. నాందేడ్ పట్టణానికి చేరుకున్న ముఖ్యమంత్రి అక్కడి నుండి శిక్షణా శిభిరం ఏర్పాటు చేసిన అనంత్ లాన్స్ కు వేదిక వద్దకు చేరుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ శిక్షణ శిబిరాన్ని సీఎం కేసీఆర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించారు. కేసీఆర్ పర్యటన నేపథ్యంలో నాందేడ్ వ్యాప్తంగా కేసీఆర్కు స్వాగతం పలుకుతూ పెద్ద ఎత్తున స్వాగత తోరణాలు, ఫ్లెక్సీలు వెలిశాయి. శిక్షణ శిబిరం నిర్వహించే అనంత్లాన్స్ వేదిక మొత్తం గులాబీ మయమైంది. మహారాష్ట్రలోని మొత్తం 288 అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన పార్టీ ముఖ్య నాయకులు శిక్షణా శిబిరాలకు తరలివచ్చారు. మహరాష్ట్రలో బిఆర్ఎస్ లో ఇతర పార్టీల ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు చేరారు. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ మహారాష్ట్రలోని ప్రతి గ్రామంలో బిఆర్ఎస్ కమిటీలు వుండాలి. జెండాలు ఎగరాలి. శివాజీ మహారాజ్ గారిది ఈ ప్రదేశం, డా.బిఆర్ అంబేడ్కర్ ఇక్కడి వారే... ఇంకా ఎందరో మహానుభావులు పుట్టిన గడ్డ ఇది. బుద్దిజీవుల దేశం ఇది. ఆటోలు, టాక్సిలు, ఇతరత్రా ఉపయోగానికి స్టిక్కర్లు. మంచిగా కనపడేటట్లు పాటలు విన్నారు కదా? మంచిగా వున్నాయి కదా? ఇంకా వేల పాటలు తయారు చేద్దాం.., ఇంకా చాలా కేసెట్లు తీద్ధాం ప్రతినెల. సోషల్ మీడియా, యూట్యూబ్ జమానా నడుస్తున్నది. మొదటగా మీ ఫోన్లలో వేసుకోండి... తరువాత మీ ఊర్లల్లోని వాట్సాప్ గ్రూపుల్లో షేర్ చేయండని అన్నారు.

మహారాష్ట్ర సోషల్ మీడియా ఇంచార్జి దేశ్ ముఖ్ వుంటాడు. పదాది కారులు నియమించుకోవాలి. కోట్లు పెట్టి కొంటున్నాము. వాటిని ఒక లక్ష్యంతో కొంటున్నాము. లక్ష్యాన్ని చేధించాలి. దేశంలో మార్పు కోసమే బీఆర్ఎస్.. ఒక ఉన్నతమైన లక్ష్యంతో పనిచేస్తున్నాం. మనసుతో పనిచేయాలి. రెండు రాష్ట్రాలు వేల కిలోమీటర్ల మేర సరిహద్దును పంచుకుంటున్నాయి. కృష్ణా, గోదావరి నదులు పుట్టిన మహారాష్ట్రలో నీటి కొరత ఎందుకని ఆయన ప్రశ్నించారు. 1 లక్షా 40 వేల మంది టిఎంసీల వర్షం కురుస్తుంది. కానీ ఇందులో సగం (70 టిఎంసీల నీరు) ఆవిరైపోతుంది. (మిగతా సగం 70 టిఎంసీల నీరు) నదుల్లో లభ్యత వుంటుంది. ఇది నేను కాని బిఆర్ఎస్ పార్టీ కాని చెప్పటం లేదు. మన కేంద్ర సిడబ్ల్యూసీ చెప్పిన విషయం . 20వేల టిఎంసీల నీరు మాత్రమే ఉపయోగించుకుంటున్నాం. 50వేల టిఎంసీల నీరు సముద్రం పాలు చేసుకుంటున్నాము. కరువుతో అల్లాడిన తెలంగాణ నేడు దేశంలో అత్యధిక ధాన్యం పండిస్తున్నది.

తెలంగాణలో సాధ్యమైంది మహారాష్ట్రలో ఎందుకు సాధ్యం కాదు. దశాబ్దాల కాలం పాటు పాలించిన కాంగ్రెస్ దేశానికి ఏమి చేసిందని ప్రశ్నించారు.

చిన్న దేశాలైన సింగపూర్, మలేషియా అభివృద్ధి చెందయి. మహారాష్ట్ర, తెలంగాణ రాష్ట్రాలకు ఎంతో అనుబంధం ఉందని తెలిపారు. మహారాష్ట్రలో వారానికోసారి తాగు నీరు వస్తుంది ఎందుకు? పుష్కలంగా నీరు ఉన్నా వాడుకోలేని పరిస్థితిలో ఉన్నాము. దేశం మొత్తం ఒక మార్పు తేవాలనే లక్ష్యంతో బిఆర్ఎస్ ఆవిర్భవించింది.

దేశంలో రైతులు ఎప్పుడూ పోరాటం చేయాల్సిన దుస్థితి ఎందుకు? మహరాష్ట్ర తెలంగాణ మధ్య ఒక ప్రత్యేక అనుబంధం. ఒకసారి అడుగు ముందుకు వేస్తే వెనకడుగు వేసేది లేదని అయన అన్నారు.

# పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి ఘననివాళి

## సీపీఎం నాయకుడు కిల్లో సురేంద్ర

**అరకులోయ**

పుచలపల్లి సుందరయ్య చూపిన బాట లో ప్రతి ఒక్కరు నడవాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కిల్లో సురేంద్ర అన్నారు పుచ్చలపల్లి సుందరయ్య 38వ వర్ధంతి సుందరయ్య చిత్రపటానికి అరకులోయ గిరిజన సంఘం భవనంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె సురేంద్ర మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో పాల్గొని కమ్యూనిస్టు పోరాట యోధుడు దళితులు, రైతులు, వ్యవసాయ కార్మికులు సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించారని తెలంగాణ సాయుధ పోరాటానికి ముఖ్య భూమిక పోషించారు సుందరయ్య నెల్లూరు జిల్లా అలగాను పాడు గ్రామం లో భూస్వామ్య కుటుంబం లో జన్మించారు అంటరానితనాని వ్యతిరేకంగా ఆర్థిక సమానత్వం కోసం పోరాడి పేదలకు లక్షలాది ఎకరాల భూమిపంచారని శాసనసభ్యుడు పార్లమెంట్ సభ్యుడుగా ప్రజలకు సేవలు అందించలన్నారు తన యావదాస్తిని ప్రజలకు పంచారని ఆయన ఆశయ సాధన కోసం నేడు కేంద్ర, ప్రభుత్వం మతోన్మాదం విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలి అన్నారు రాష్ట్ర ప్రభుత్వాలు ఆలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి మనం కూడ సమసమాజం కోసం పాటుపడాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు ప్రజలను ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి ఉమా మహేశ్వరరావు ఐద్వా గిరిజన మహిళా సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షురాలు వివి జయ గిరిజన మహిళ సంఘం నాయకురాలు జి సన్యాసమ్మ సిపిఎం పార్టీ మండల నాయకులు కె మగ్గన్న గిరిజన సంఘం మండల కార్యదర్శి పి రామన్న తదితరులు పాల్గొన్నారు

# సొంతింటి కలను నిజం చేసిన జగన్ మోహన్ రెడ్డి

**పిఠాపురం**

నిరుపేదల సొంతింటి కలను నిజం చేసి చూపించిన మహోన్నత వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని పేద ప్రజలకు ఉచితంగా ఇళ్ల స్థలాలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇస్తే చూసి ఓర్వలేక నారా చంద్రబాబు నాయుడు తప్పుడు ప్రచారాలు చేస్తున్నాడని పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు అన్నారు.. రాష్ట్రంలో పేద ప్రజలకు ఉచితంగా ఇళ్ల స్థలాలు పంపిణీ విషయమై మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా పిఠాపురం మండలం ఎల్లం ఒ.ఔ.పురం గ్రామంలో ఎమ్మెల్యే దొరబాబు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలతో కలిసి ఎమ్మెల్యే పెండెం దొరబాబు గ్రామంలో నిరసన ర్యాలీ చేపట్టారు నారా చంద్రబాబు నాయుడు కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొరబాబు మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఏనాడూ నారా చంద్రబాబు నాయుడు పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వలేదని ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ఇస్తే చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నాడని ఈ సందర్భంగా ఆయన ఆరోపించారు ...ఈ కార్యక్రమంలో. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బుర్ర అనుబాబు. ఎంపీపీ కన్నాబత్తుల కామేశ్వరరావు. గట్టెం వీర మోహన్ రావు .గట్టెం మహేశ్వర రావు. జవ్వాది కృష్ణ మాధవరావు. కర్రీ దుర్గాప్రసాద్. జవ్వాది వాడపల్లి. ముమ్మిడి శేఖర్ ..గ్రామ సర్పంచ్ పడాల ఏడుకొండలు. మాజీ సర్పంచ్ కరెడ్ల పద్మరాజు. నడిగట్ల చింతలరావు. దివిట్ల వెంకట్రావు. జవ్వాది నాయుడు. ఉలవల భూషణం. ధారా వెంకట్రావు. నల్ల రాంబాబు .కొట్టేటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు..

# ట్రిపుల్ వన్ జీవో ఎత్తివేత

## సంబరాలు చేసుకుంటున్న జనాలు

**హైదరాబాద్ :**

ట్రిపుల్ వన్ జీవో ఎత్తివేతతో ఆ పరిధిలో గ్రామస్థులు పండగ చేసుకుంటున్నారు. రెండు దశబ్దాల కల నెరవేరిందంటూ బాణాసంచ కాల్చి సంతోషం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ కేబినెట్ జీవో ట్రిపుల్ వన్‌నె ఎత్తివేస్తూ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. దీంతో ట్రిపుల్ వన్ జీవో కోసం ఎదురు చూస్తున్న వారికి బిగ్ రిలీఫ్ లభించింది. జీవో ఎత్తివేత కోసం ఎన్నో పోరాటాలు. ఆ తర్వాత ఎత్తివేతకు కూడా ఆందోళనలు సాగాయి. ఎట్టకేలకు లాభనష్టాలపై ఒక అంచనాకు వచ్చిన ప్రభుత్వం ట్రిపుల్ వన్ జీవోను ఎత్తివేసింది. ఈ జీవో పరిధిలోకి వచ్చే గ్రామాల్లో ఇక అంతా ఓపెన్‌హైదరాబాద్‌లోని జంట జలాశయాల రక్షణ కోసం 1996 మార్చి 8న 111 జీవో తీసుకొచ్చింది. రాజేంద్రనగర్, చేవెళ్ల అసెంబ్లి నియోజకవర్గాల్లో దాదాపు 10 కి.మీటర్ల రేడియస్ కలిగి ఉంది. 7 మండలాల్లో లక్షా 30 వేల ఎకరాల భూమి ఉంది. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ పరివాహక ప్రాంతాలను కాపాడడం కోసం జీవో తెచ్చారు. మొత్తం10 కి.మీటర్ల రేడియస్‌లో కాలుష్య కారక ఫ్యాక్టరీలు, హోటళ్లు నిర్మాణానికి వీలులేదు. క్యాచ్ మెంట్ ఏరియాలో వేసే లే ఔట్లలో 60 శాతం ఓపెన్ ప్లేస్ ఉండాలి. ఇక భూమిలో 90 శాతం కన్జర్వేషన్ కోసం కేటాయించాలి. జీ ప్లస్ 2కి మించి నిర్మాణాలు చేపట్టరాదు. మొయినాబాద్, శంషాబాద్, షాబాద్, కొత్తూరు, రాజేంద్రనగర్, శంకర్‌పల్లి, చేవెళ్ల మండలాల్లో ఈ నిబంధనలు పెట్టారుఅయితే సిటీ శరవేగంగా అభివృద్ధి జరగడంతో 111ను తుంగలో తొక్కి అక్రమ నిర్మాణాలు వెలిశాయి. గత పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలోనే 111 జీవోపై నిర్ణయం తీసుకుంటామని కేసీఆర్ ప్రకటించారు. ప్రతి సంవత్సరం రియల్ ఎస్టేట్ వ్యాపారం జోరుగా సాగడం, విచ్చల విడిగా నిర్మాణాలు, బహుళ అంతస్తులు, బడా బాబుల ఫాం హౌజ్‌ల అడ్డాలుగా మారింది. ఇది పర్యావరనానికి తీవ్రంగా నష్టం వాటిల్లుతుందని ఎన్జీవో సంస్థలు కోర్టును ఆశ్రయించాయి. 111 జీవో పై వేసిన ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్ట్‌ను చూసి ఎత్తివేస్తామని కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించారు. భవిష్యత్తులో హైదరాబాద్ తాగునీటికి సమస్య రాదని ప్రభుత్వం హామీ ఇచ్చింది. హైదరాబాద్‌కు ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాలు నీళ్లు అవసరం లేదని గోదావరి, కృష్ణా జలాలే పుష్కలంగా ఉన్నాయని తెలిపింది. ఒకే సారి కాకుండా దశల వారీగా ట్రిపుల్ వన్ జీవోను ఎత్తివేస్తామని చెప్పింది. ప్రత్యేకంగా మాస్టర్ ప్లాన్లు, గ్రీన్ జోన్లు ఏర్పాటు చేస్తామని ప్రకటించిందిఈ నేపథ్యంలోనే అన్నింటిని పరిశీలించిన క్యాబినెట్ మొత్తం111 జీవోనే ఎత్తేస్తూ నిర్ణయం తీసుకుంది. ఊఓఆం పరిధిలో ఎలాంటి నియమ నిబంధనలు వర్తిస్తాయో.. అవన్నీ ట్రిపుల్ వన్ జీవోలో వర్తిస్తాయని ప్రకటించింది. దీంతో దాదాపు లక్షా 32 వేల 6 వందల ఎకరాలు అందుబాటులోకి వస్తుంది. అంటే, భూమి సరఫరా పెరుగుతుంది. కాబట్టి, ఆటోమెటిగ్గా స్థలాల ధరలు తగ్గుముఖం పడతాయి. ఇప్పుడున్న గిరాకీ కూడా ఉండదు. స్థలాల ధరలు అధికంగా ఉండటం, అపరిమిత సంఖ్యలో అంతస్తులు వేసుకునే వెసులుబాటు ఉండటం వల్ల.. ఎక్కువ శాతం డెవలపర్లు యూడీఎస్, ప్రీలాంచ్ స్కీములంటూ మొదలు పెడుతారు. ఇప్పుడు ఎక్కువ భూమి అందుబాటులోకి రావడం వల్ల యూడీఎస్, ప్రీలాంచ్ ప్రాజెక్టులకు చెక్ పడనుంది. ప్రధానంగా కోకాపేట్, కొల్లూరు, వెలిమల, పాటి ఘనపూర్ వంటి ప్రాంతాల్లో యూడీఎస్, ప్రీలాంచ్ ప్రాజెక్టుల్ని ఆరంభించిన వారికి ఇది పెద్ద షాక్ ఇస్తుంది. ఎందుకంటే, పక్కనే ఎక్కువ భూమి అందుబాటులోకి రావడంతో సరఫరా పెరిగి.. గిరాకీ తగ్గుతుంది. ప్లాట్ల రేట్లు తగ్గితే అక్కడే కొనుక్కోవడానికి ప్రయత్నిస్తారు తప్ప.. అక్రమ రీతిలో అమ్మే ప్రాజెక్టుల్లో ఫ్లాట్లు కొనేందుకు చాలామంది ముందుకు రారు.

# ఇది పెత్తందార్లలకు, పేదవారికి మధ్య జరుగుతున్న యుద్ధం

## పేదలకు అండగా వైయస్ జగన్..

## పెత్తందారులకు చంద్రబాబు

## కొమ్ముకాస్తున్నారు

## ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి

**ఎమ్మిగనూరు**

ఎమ్మిగనూరు పట్టణంలో బడుగు బలహీన వర్గాల ప్రజలను కించపరచేలా మీకు ఇచ్చే సెంటు భూమి శవం పూడ్చడానికి సరిపోతుందంటూ చంద్రబాబు నాయుడు చేసిన అప్రజాస్వామిక, అహంకారపూరిత వ్యాఖ్యలను ఖండిస్తూ మన ప్రియతమ నాయకులు, నియోజకవర్గ సీనియర్ నాయకుడు "ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి" గారు, మండల కన్వీనర్ బిఆర్. బసిరెడ్డి గారి ఆధ్వర్యంలోఎమ్మిగనూరు పట్టణంలో స్థానిక మండల ఆఫీను అవరణ నుండి వైయస్సార్ సర్కిల్ మీదుగా సోమప్ప సర్కిల్ వరకు "నిరసన ర్యాలీ" నిర్వహించి, అనంతరం చంద్రబాబు నాయుడు దిష్టిబొమ్మను దహనం చేశారు.

# నెగిటివ్ రోల్ లో బాలయ్య



యశ్ రాజ్ ఫిలిమ్స్ స్పై యూనివర్స్ లో భాగంగా తెరకెక్కనున్న 'వార్-2'తో జూనియర్ ఎన్టీఆర్ బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వనున్న సంగతి తెలిసిందే. 'బ్రహ్మాస్త్ర' ఫేమ్ అయాన్ ముఖర్జీ దర్శకత్వంలో రూపొందనున్న ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ తో కలిసి ఎన్టీఆర్ స్క్రీన్ షేర్ చేసుకోనున్నాడు. అయితే ఈ సినిమా అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. ఇదిలా ఉంటే ఈ సినిమాలో ఎన్టీఆర్ రోల్ కి సంబంధించి రకరకాల చర్చలు జరుగుతున్నాయి. ఇందులో హృతిక్, ఎన్టీఆర్ ఇద్దరూ హీరోలేనని ఒకసారి.. కాదు ఎన్టీఆర్ విలన్ అని మరోసారి ఇలా రకరకాల వార్తలు వినిపిస్తున్నాయి. ఇక ఇప్పుడు తాజాగా 'వార్-2'లో ఎన్టీఆర్ నెగిటివ్ రోల్ లో నటిస్తున్నట్లు బలంగా న్యూస్ వినిపిస్తోంది.'వార్-2'లో ఎన్టీఆర్ రోల్ నెగిటివ్ షేడ్స్ తో చాలా పవర్ ఫుల్ గా ఉంటుందట. ఈ పాత్రలో చాలా లేయర్స్ ఉంటాయట. కేవలం 'వార్-2'లో మాత్రమే కాదు.. మొత్తం స్పై యూనివర్స్ కే ఈ పాత్ర చాలా కీలకమట. అందుకే నిర్మాత ఆదిత్య చోప్రా పట్టుబట్టి మరీ ఆ పాత్ర కోసం ఎన్టీఆర్ ను రంగంలోకి దింపుతున్నట్లు తెలుస్తోంది. ఎన్టీఆర్ ఎలాంటి పాత్రలోనైనా యిట్టే ఇమిడిపోతాడు. 'జై లవ కుశ' సినిమాలో రావణ(జై)గా నెగిటివ్ పాత్రలో అదరగొట్టాడు. ఇప్పుడు 'వార్-2'తో తన నటనతో దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఫిదా చేస్తాడు అనడంలో సందేహం లేదు.ఎన్టీఆర్ ప్రస్తుతం తన 30వ సినిమాని కొరటాల శివ దర్శకత్వంలో చేస్తున్నాడు. ఎన్టీఆర్ పుట్టినరోజు(మే 20) కానుకగా రేపు ఈ మూవీ టైటిల్, ఫస్ట్ లుక్ రివీల్ చేయనున్నారు. అలాగే మే 20న 'వార్-2' అఫీషియల్ అనౌన్స్ మెంట్ వచ్చే అవకాశముంది. వీటితో పాటు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలోనూ ఓ భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ చేయనున్నాడు ఎన్టీఆర్.

# 'లాల్ సలాం'లో క్రికెట్ లెజెండ్ కపిల్ దేవ్‌తో యాక్టింగ్ లెజెండ్ సూపర్‌స్టార్ రజినీకాంత్



ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందుతోన్న లేటెస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ 'లాల్ సలాం'. విష్ణు విశాల్, విక్రాంత్ హీరోలుగా నటిస్తోన్న ఈ చిత్రాన్ని ఐశ్వర్య రజినీకాంత్ డైరెక్ట్ చేస్తున్నారు. సూపర్ స్టార్ రజినీకాంత్ ఇందులో కీలక పాత్రలో నటిస్తుండం మెయిన్ హైలైట్. రీసెంట్‌గా ముంబై డాన్ మొయిద్దీన్ భాయ్‌గా నటిస్తోన్న తలైవర్ లుక్‌ను చిత్ర యూనిట్ రివీల్ చేయగా ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఈ ఎక్స్‌పెక్టేషన్స్‌ను తన ట్వీట్‌తో నెక్ట్స్ రేంజ్‌కు తీసుకెళ్లిపోయారు రజినీకాంత్.తాజాగా ఆయన తన ట్విట్టర్‌లో లెజెండ్రీ క్రికెటర్, 1983లో తొలిసారి ఇండియాకు క్రికెట్ వరల్డ్ కప్‌ను సాధించిన పెట్టిన నాటి కెప్టెన్ కపిల్ దేవ్‌తో కలిసి ఉన్న ఫొటోను షేర్ చేశారాయన. "లెజెండ్రీ పర్సన్, మనం అందరం ఎంతో గౌరవించాల్సిన గొప్ప మనిషి కపిల్ దేవ్‌జీతో కలిసి పని చేయటాన్ని గౌరవంగా భావిస్తున్నాను. క్రికెట్ వరల్డ్‌కప్‌ను సాధించి మన భారతదేశం గర్వపడేలా చేశారాయన" అంటూ కపిల్ దేవ్‌తో వర్కింగ్ ఎక్స్‌పీరియెన్స్‌ను షేర్ చేసుకున్నారు రజినీకాంత్. నటనలో లెజెండ్రీ పర్సనాలిటీ క్రికెట్ లెజెండ్‌ను ప్రశంసిస్తూ చేసిన సదరు ట్వీట్ హాట్ టాపిక్‌గా మారటమే కాదు.. నెట్టింట తెగ వైరల్ అవుతోంది. మరో వైపు కపిల్ దేవ్ సైతం రజినీకాంత్‌తో ఉన్న ఫొటోను తన ఇన్‌స్టా స్టోరీలో షేర్ చేస్తూ 'రజినీకాంత్‌గారితో కలిసి పని చేయటం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను' అన్నారు.భారీ బడ్జెట్ విజువల్ వండర్స్ చిత్రాలతో పాటు డిఫరెంట్ కంటెంట్ చిత్రాలను ప్రేక్షకులకు అందిస్తూ చిత్ర నిర్మాణ రంగంలో తమ కంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్. రీసెంట్‌గా విడుదలైన పాన్ ఇండియా మూవీ పొన్నియిన్ సెల్వన్ 2తో సూపర్ సక్సెస్‌ను సాధించి సంగతి తెలిసిందే. ఈ నిర్మాణ సంస్థ నుంచి రానున్న మరో క్రేజీ ప్రాజెక్ట్ 'లాల్ సలాం'. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. మరో వైపు కమల్ హాసన్, స్టార్ డైరెక్టర్ శంకర్ కాంబోలో రూపొందుతోన్న 'ఇండియన్ 2', అరుణ్ విజయ్, ఎమీ జాక్సన్ హీరో హీరోయిన్లుగా నటిస్తోన్న 'మిషన్ చాప్టర్ 1', కోలీవుడ్ అగ్ర కథానాయకుడు అజిత్‌తో చేస్తోన్న భారీ బడ్జెట్ చిత్రం 'విడా ముయర్చి' వంటి క్రేజీ ప్రాజెక్ట్స్‌ని కూడా లైకా ప్రొడక్షన్స్ నిర్మిస్తోంది

# మళ్లీ సింహాద్రి...రీ రిలీజ్



ప్రస్తుతం మన టాలీవుడ్ లో రీ రిలీజ్ ట్రెండ్ నడుస్తున్న విషయం తెలిసిందే. ఒకప్పటి స్టార్ హీరోల సినిమాలను రీ రిలీజ్ ల రూపంలో మళ్ళీ థియేటర్స్ లో విడుదల చేస్తున్నారు. అలా ఇప్పటికే పలువురు అగ్ర హీరోల సినిమాలు రీ రిలీజ్ అయి రికార్డులు క్రియేట్ చేశాయి. అయితే తాజాగా యంగ్ టైగర్ ఎన్టీఆర్ మాత్రం రీ రిలీజ్ ల విషయంలో ఓ సంచలన రికార్డును క్రియేట్ చేశాడు. ఎన్టీఆర్ ఆల్ టైం ఇండస్ట్రీ హిట్ అయిన 'సింహాద్రి' మూవీ మే 20న రీరిలీజ్ కాబోతుంది. 20 సంవత్సరాల క్రితం వచ్చిన 'సింహాద్రి' రీ రిలీజ్ కి 1000 షోలు ఉండడం.. దానికి తోడు ఫ్రీ రిలీజ్ ఈవెంట్ కూడా గ్రాండ్ గా జరిగింది. ఇప్పటివరకు ఓ రీ రిలీజ్ సినిమాకి ఫ్రీ రిలీజ్ ఈవెంట్ జరగడం అంటే అది మామూలు విషయం కాదు. ఈ రికార్డ్ కేవలం ఎన్టీఆర్ 'సింహాద్రి' మూవీకి మాత్రమే దక్కడం విశేషం.

ఇక సింహాద్రి మూవీ ని 4ఎ, డాల్బీ, అట్మాస్ వెర్షన్ లో భారీ ఎత్తున విడుదల చేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ఓవర్సీస్ లోనే సుమారు 150 కి పైగా థియేటర్స్ లో ఈ సినిమాని ప్రదర్శించబోతున్నారు. అంతేకాదు ప్రపంచంలోనే అతిపెద్ద స్క్రీన్ అయిన మెల్ బోర్న్ ఐమాక్స్ థియేటర్ లోనూ సింహాద్రి రిలీజ్ అవుతోంది. ఈ క్రమంలోనే ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్స్ కూడా ఓ రేంజ్ లో జరుగుతున్నట్లు సమాచారం వినిపిస్తోంది. అయితే ఈ సినిమాకి వచ్చిన కలెక్షన్స్ లోని లాభాలను ఓ మంచి పని కోసం ఉపయోగించాలని భావిస్తున్నారట మేకర్స్.అందుతున్న సమాచారం ప్రకారం పేదరికంతో బాధపడుతున్న ఎన్టీఆర్ ఫ్యాన్స్ కి ఈ సినిమా కలెక్షన్స్ ద్వారా వచ్చిన డబ్బుని పంచేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు డిస్ట్రిబ్యూటర్స్ సూచించిన అభిమానులకు ఈ సాయం అందబోతోందనే టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం ఈ వార్తలు సోషల్ మీడియా అంతటా వైరల్ అవుతున్నాయి. మరి ఇందులో ఎంతవరకు వాస్తవం ఉందో తెలియాల్సి ఉంది.

# జూన్ 9న విడుదల కానున్న సిద్ధార్థ్, దివ్యాంశ కౌశిక్ ల 'టక్కర్' చిత్రం



'నువ్వొస్తానంటే నేనొద్దంటానా', 'బొమ్మరిల్లు' వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్న చార్మింగ్ హీరో సిద్ధార్థ్ త్వరలో 'టక్కర్' సినిమాతో అలరించడానికి సిద్ధమవుతున్నారు. ఈ చిత్రానికి కార్తీక్ జి. క్రిష్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వప్రసాద్ ఈ చిత్రాన్ని అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్, పాషన్ స్టూడియోస్ తో కలిసి నిర్మిస్తున్నారు. వివేక్ కూచిభొట్ల సహ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాలో దివ్యాంశ కౌశిక్ కథానాయికగా నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని జూన్ 9న తెలుగు, తమిళ భాషల్లో భారీ స్థాయిలో విడుదల చేస్తున్నట్లు తాజాగా చిత్ర బృందం ప్రకటించింది.

సాధారణంగా సిద్ధార్థ్ సినిమాలలో ప్రేమ సన్నివేశాలు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. అయితే ఈ సినిమాలో ప్రేమ సన్నివేశాలతో పాటు ఉత్కంఠను రేపేలా అదిరిపోయే యాక్షన్ సన్నివేశాలు కూడా ఉండనున్నాయి. ఇప్పటికే విడుదలైన 'టక్కర్' టీజర్ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. రొమాన్స్, యాక్షన్ మేళవింపుతో రూపొందిన ఈ టీజర్ సినీ ప్రియుల దృష్టిని ఆకర్షించింది. ఇక టీజర్ లో సిద్ధార్థ్ సరికొత్త మేకోవర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే ఈ సినిమా నుంచి విడుదలైన 'కయ్యాలే', 'పెదవులు వీడి మౌనం' పాటలు కూడా విశేష ఆదరణ పొందాయి. కథానాయిక స్వభావాన్ని తెలియజేసేలా, ప్రకృతి అందాల నడుమ చిత్రీకరించిన 'కయ్యాలే' పాట కట్టిపడేసింది. నాయకానాయికల ఘాటు ప్రేమను తెలిపేలా సాగిన 'పెదవులు వీడి మౌనం' పాట మనసు దోచేసింది. ఇలా పాటలు, ప్రచార చిత్రాలతో ప్రేక్షకుల్లో ఈ సినిమాపై ఆసక్తి రోజురోజుకి పెరుగుతోంది. ఈ చిత్రంతో సిద్ధార్థ్ మరో భారీ విజయాన్ని అందుకోవడం ఖాయమనే అంచనాలున్నాయి.

ఈ రొమాంటిక్ యాక్షన్ రైడ్ ప్రేక్షకులను ఆకట్టుకొని ఘన విజయం సాధించి, సిద్ధార్థ్ కెరీర్ లో మరో గుర్తుండిపోయే సినిమా అవుతుందని చిత్ర బృందం ఎంతో నమ్మకంగా ఉంది. ఈ సినిమాలో అభిమన్యు సింగ్, యోగి బాబు, మునీశ్ కాంత్, ఆర్జే విఘ్నేశ్ కాంత్ తదితరులు ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. నివాస్ కె. ప్రసన్న సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్ గా వాంచినాథన్ మురుగేశన్, ఆర్ట్ డైరెక్టర్ గా ఉదయ కుమార్ కె, ఎడిటర్ గా జీఏ గౌతమ్ వ్యవహరిస్తున్నారు.

తారాగణం: సిద్ధార్థ్, దివ్యాంశ కౌశిక్, అభిమన్యు సింగ్, యోగి బాబు, మునీశ్ కాంత్, ఆర్జే విఘ్నేశ్ కాంత్

Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950